بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ   نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ   وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 6 సంచిక 36

వార్షిక చందా 575/-రూ॥

09 సెప్టెంబర్, 2021 క్రీ, శ.   09 తబూఖ్ 1400 హి, శ.   01 సఫర్ 1443 హి, ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلْ اَتَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَمْلِكُ لَكُمْ ضَرًّا وَّلَا نَفْعًا ۭ وَاللّٰهُ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ○

అనువాదం: "నీవు ఇట్లనుము: మీరు అల్లాహ్‌ను కాదని, మీ ఇష్టమునకు గాని, లాభమునకు గాని యజమాని కాని వానిని ఆరాధింతురా? సర్వ శ్రావణ సమర్థుడు, సర్వజ్ఞుడైన వాడే అల్లాహ్."

( మాయిదా: 77).

**పిల్లలు ఏడుస్తూ, అరుస్తూ తల్లడిల్లి నట్లు చేసినచో ఆ తల్లి ఏంతో ఆందోళనకు గురై ఆ పసికందుకు పాలు త్రాపించడాన్ని మనం సాధారణంగా చూస్తుంటాము........ దేవుని దయానుగ్రహాలతో కూడిన పాలు కూడ ఒక విధమైన తల్లడిల్లడంను కోరుకుంటుంది. అందుకే అతని ముందు ఏడుస్తున్న కన్నులతో మోకరిల్లవలెను.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### నమాజ్ ముఖ్యోద్దేశము, సారాంశం దుఆయే:-

నమాజ్ యొక్క ముఖ్యోద్దేశము, సారంశం దుఆయే. దేవుని సృష్టి ధర్మమునకు అనుకూలముగానే దుఆ పనిచేస్తుంది. పిల్లలు ఏడుస్తూ, అరుస్తూ తల్లడిల్లి నట్లు చేసినచో ఆ తల్లి ఏంతో ఆందోళనకు గురై ఆ పసికందుకు పాలు త్రాపించడాన్ని మనం సాధారణంగా చూస్తుంటాము. దైవత్వం మరియు దాసత్వంలో కూడ ఇలాంటి ఒక అనుబంధము గలదు. ఈ అనుబంధాన్ని ప్రతి ఒక్కరు అర్థం చేసుకోలేరు. మానవుడు దేవుని గుమ్మంపై పడి, ఎంతో వినయంతో, భక్తి శ్రద్ధలతో మోకరిల్లుతూ తన పరిస్థితిని అతనికి విన్నవించుకుంటూ, తమ అవసరాలను అర్జించినచో దేవుని దైవత్వం ఉత్తేజితమై అట్టి మానవున్ని కరుణిస్తుంది.

### తల్లడిల్లడం:-

దేవుని దయానుగ్రహాలతో కూడిన పాలు కూడ ఒక విధమైన తల్లడిల్లడంను కోరుకుంటుంది. అందుకే అతని ముందు ఏడుస్తున్న కన్నులతో మోకరిల్లవలెను. దేవుని ముందు ఏడ్వడం, తూడ్చడం వలన ఎలాంటి ప్రయోజనం కలుగదు అనే ఆలోచన సరైనది కాదు. పైగా అది తప్పుడు ఆలోచన. ఇలాంటి ఆలోచనలు కల్గినవారే దేవుని ఉనికిని, అతని సుగుణాలను, అతని శక్తులను, అతని స్వభావములను విశ్వసించరు. ఒకవేళ వారు స్వచ్ఛమైన విశ్వాసాన్ని కల్గియున్నచో ఇలాంటి మాటలు ఎన్నడు మాట్లాడేవారు కాదు. ఎప్పుడైన ఏ వ్యక్తి అయినా దేవుని సన్నిధిలోకి వచ్చి, అతడు స్వచ్ఛమైన మనస్సుతో ప్రాయశ్చిత్తం చేసుకుంటూ మోకరిల్లినచో దేవుడు వారిని అనుగ్రహిస్తూనే వచ్చాడు. ఒక కవి చాలా గొప్ప నిజాన్నే తెల్పినాడు.

عاشق کہ شد کہ یار بحالش نظر نہ کرد   اے خواجہ درد نیست وگرنہ طبیب ہست

(అనువాదం: ఒకరిని అభిమానిగా మార్చుకున్న తరువాత అతనిని పట్టించుకోని నాధుడు ఎవరైనా ఉన్నారా?. ఓ వ్యక్తి! నీకు బాధయే లేదు. నిజానికి వైద్యుడు నీ చెంతనే ఉన్నాడు.)

మీరు పవిత్రమైన మనస్సుతో అతని సన్నిధికి రావాలని అల్లాహ్ తాలా కోరుకుంటున్నాడు. దానితో పాటు అట్టి పవిత్రతకు అనుగుణమైన ఆచరణలను స్వయానే మీరు అలవర్చుకుంటూ, స్వచ్ఛమైన మార్పును కల్పించుకొనుము అనేఒక చిన్న నిబంధనను ఏర్పాటు చేశాడు. దేవునిలో చిత్ర విత్రమైన అద్భుతాలు, మహిమలు ఉన్నాయి. అతనిలో అనంతమైన అనుగ్రహాలు, శుభములు గలవు. కాని వాటిని చూడడానికి, పొందడానికి అభిమానం కల్గిన కన్నులు కావలెయును. ఒకవేళ స్వచ్ఛమైన అభిమానం ఉన్నచో వారి అసంఖ్యాకమైన దుఆలను దేవుడు ఆలకిస్తాడు. పైగా సహకారాన్ని అందిస్తాడు. కాని అందుకు ఉన్నటు వంటి నిబంధన ఏమిటనగా, దేవుని పట్ల స్వచ్ఛత, స్వాభిమానం తప్పక ఉండవలెను.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 320, ప్రచురణ 2018, ఖాదియాన్).

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు అల్ హిజర్ అధ్యాయపు 9వ సూక్తి **మా నునజ్జిలుల్ మలాఇకత ఇల్లా బిల్ హఖ్ఖి వమా కానూ ఇజన్ మ్మున్‌జరీన్** అనువాదం: మేము (ఎప్పుడు) దేవదూతలను (అవతరింపజేసినచో) సత్యముతో అవతరింపజేస్తాము. ఒకవేళ (అవిశ్వాసుల కొరకు అవతరింప జేసినచో) ఆ సమయంలో వారికి (క్షణం) కూడ వ్యవధి ఇవ్వబడదు (అనే విషయం వారికి తెలియదా?). ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

హఖ్ (సత్యము) అనే పదం యొక్క అర్థం ఇంతకు ముందే తెలియజేయడం జరిగింది. కావున ఈ సూక్తిలో ఆ పదానికి సత్యమైన వాక్యము అని అర్థం వచ్చును. దాని భావమేమనగా దేవదూతలు దైవ గ్రంథముతో అవతరిస్తుంటారు. కాని మీపై దేవదూతలు అవతరించుటకు మీరు దైవ ప్రవక్తలు కారు, ఇంకా దైవ గ్రంథము అనుగ్రహించబడుటకు అర్హులు అంతకన్న కాదు. లేదా ఇక్కడ హఖ్ (సత్యము ) అనే పదానికి ఇస్తిహ్‌ఖాఖ్ అని అర్థం వస్తుంది. అనగా నెమ్మది నెమ్మదిగా ఎవరైతే అర్హతను సాధిస్తుంటారో అందుకు అనుగుణముగా దేవదూతలు కూడ అవతరిస్తూంటారు. అల్లాహ్ తాలా ప్రవక్తలపై, విశ్వాసులపై వారి వారి సత్యప్రామాణికమును అనుసరించి అవతరిస్తుంటారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించు దేవదూతలు కరుణా స్వభావం కల్గిన దేవదూతలు. ఆ దేవదూతలు కేవలం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరికే కనిపిస్తుంటారు. (10వ పుటలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### లోభితనంను అరికట్టుట, జకాత్ మరియు దానధర్మాలను ప్రోత్సహించుట:-

(1427) హజ్రత్ హకీం బిన్ హజామ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. పై చేయి క్రింది చేయి కంటే చాలా గొప్పది. నీ పరిరక్షణలో ఎవరైతే ఉన్నారో వారికే ముందుగా చెల్లించుము. తమ అవసరాలను తీర్చుకున్న తరువాత చెల్లించునదే ఉత్తమమైన దానము. ఎవరైతే ఇతరులను యాచించకుండా ఉండాలనుకుంటారో అల్లాహ్ వారికి యాచించనంతగా అనుగ్రహిస్తాడు. ఎవరైతే సంవృద్ధిని కోరుకుంటారో అల్లాహ్ తాలా వారికి సంవృద్ధిని అనుగ్రహిస్తాడు.

(1431) హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు అన్‌హుమా ఇలా తెలిపారు. పండుగ రోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వచ్చారు. ఆపై రెండు రకాతుల నమాజ్‌ను చదువించారు. ఆ నమాజ్‌కు ముందు గాని , తరువాత గాని ఎలాంటి నమాజ్‌లు చదవలేదు. ఆ తరువాత మహిళల వైపు వెళ్ళారు. హుజూర్ (స) తో పాటు హజ్రత్ బిలాల్ రజి కూడ ఉన్నారు. హుజూర్ (స) మహిళలను ఉద్దేశిస్తూ దాన ధర్మాలు చేయండి అని ప్రసంగించారు. ఫలితముగా కొందరు మహిళలు తమ చేతి గాజులను, మరి కొందరు మహిళలు తమ చెవి ప్రోగులను దానం చేశారు.

(1433) హజ్రత్ అస్మా రజియల్లాహు అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇలా అన్నారు. మూటలు కట్టి దాచుకోకూడదు. (అవసరానికి అనుగుణముగా ఖర్చు చేస్తుండాలి) లేనిచో నీకు దొరకకుండా కూడ దాచబడుతుంది.

ఉస్మాన్ బిన్ అబీ షోఅబ అబ్దుహుతో ఉల్లేఖిస్తూ ఈ కథనమునే మాకు కూడ వినిపించారు. ఆ పదాలను వారు పలికినారు. లెక్కించి ఖర్చు బెట్టకండి, లేనిచో అల్లాహ్ కూడ మీకు లెక్కలు కట్టియే అనుగ్రహించును. (సహి బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, ప్రచురణ 2008).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అల్ హందులిల్లాహ్ గత శుక్రవారం రోజున అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ఇంగ్లాండ్ యొక్క వార్షిక బహిరంగ సభ ఒక సవంత్సరపు విరామం తరువాత ఒక విధముగా చెప్పదలచినచో రెండు సంవత్సరాల విరామం తరువాత మరల ప్రారంభమై మూడు రోజుల వరకు తమ ఆధ్యాత్మికతతో కూడిన దృశ్యాలను చూపిస్తూ గత ఆదివారం ముగింపుకు చేరుకున్నది.

జల్సా పూర్తి అయినా తరువాత వివిధ శాఖలలో పని చేసిన, ఇంకా చేస్తున్న సేవకులకు జల్సా ముగిసిన తదుపరి శుక్రవారం కృతజ్ఞతలు తెలియ జేయడం కూడ నా అలవాటు. సేవలు అందించిన వారికి, సేవ దృక్పథంను పూర్తిచేయుటకు ప్రయత్నించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రపంచ నలుమూలల నుండి లేఖలు వ్రాస్తున్నారు. నాకు కూడ లేఖలు వ్రాస్తున్నారు.

ఈ సంవత్సరం ఒక ప్రత్యేక ఏర్పాట్లతో నిర్వహించబడిన ఈ జల్సా అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాల ద్వారాలను ఎంత గొప్ప స్థాయిలో తెరిచిందనగా వాటిని చూసి మానవుడు కృతజ్ఞత భావంతో అతని ముందు మోకరిల్లుటకు ప్రాధాన్యత నిచ్చును. ఇలాంటి పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా మనం లెక్కించలేనన్ని శుభములను కురిపిస్తున్నాడు.

ఈ సంవత్సరం మొదటి సారిగా ప్రత్యక్ష ప్రసారాల ఆధారముగా అనేక ప్రాంతాల జమాఅత్ సభ్యులు జల్సాలో పాల్గొన్నారు. అనగా వారు తమ తమ ప్రాంతాలలోనే కూర్చొని జల్సాలు వింటున్నారు. ఆయా దృశ్యాలను ఇక్కడి జల్సా ప్రాంగణంలోని పరదాల సహాయవతో వారిని మనం చూడసాగాము.

జల్స సాలానా సందర్భమున శుభాకంక్షలు తెలుపు సందేశములు ఇంగ్లాండ్‌తో పాటు ఇంకా 9 దేశముల నుండి 109 శుభాకాంక్షల సందేశములు అందినవి. వీటిలో వీడియో సందేశములు, ఆడియో సందేశములు, లిఖిత పూర్వక సందేశములు కూడ వున్నాయి.

ఎమ్.టి.ఏ. ఇంటర్నేషనల్ ద్వారా కూడ కవరేజ్ అయినది. యూట్యూబ్ ద్వారా 15 మిలియన్ల కంటే ఎక్కవ మంది చూశారు. సుమారు 5 గంటల వరకు య్యూట్యూబ్ ద్వారా చూశారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా 35 వేల మంది ఎమ్.టి.ఏ.ను వీక్షించారు. 1.97 మిలియన్ల మంది దీనిని చూశారు. ట్విట్టర్ ద్వారా ఒక లక్ష మంది కంటే ఎక్కువ ఎమ్.టి.ఏ.చూశారు. 35 వేల మంది కంటే దీనిని ఇష్టపడ్డారు. అనంతరం వారు దీనిని ఇతరులకు పంపారు. ఫేస్ బుక్ ద్వారా కూడ ఐదున్నర లక్షల మంది వరకు సందేశము అందినది. ఇదే విధంగా ఎమ్.టి.ఏ. వెబ్ సైట్ ద్వారా ఒక లక్ష సార్లు చూడబడెను. ఏ.ఆన్.డిమాండ్ ద్వారా కూడ రెండు లక్షల కంటే ఎక్కువ మంది జల్సను చూశారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 13 ఆగష్టు 2021, ( 13 జహూర్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

అల్ హందులిల్లాహ్ గత శుక్రవారం రోజున అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ఇంగ్లాండ్ యొక్క వార్షిక బహిరంగ సభ ఒక సవంత్సరపు విరామం తరువాత ఒక విధముగా చెప్పదలచినచో రెండు సంవత్సరాల విరామం తరువాత మరల ప్రారంభమై మూడు రోజుల వరకు తమ ఆధ్యాత్మికతతో కూడిన దృశ్యాలను చూపిస్తూ గత ఆదివారం ముగింపుకు చేరుకున్నది. 2020లో కరోనా మహామ్మారి వలన వార్షిక బహిరంగ సభను నిర్వహించలేకపోయాము. కావున ఈ సంవత్సరం కూడ సుమారుగా ఇంచుమించు ఆ పరిస్థితులే పునరావృత్తం అవుతున్నందున ఈ సంవత్సరం కూడ వార్షిక బహిరంగ సభ నిర్వహించక పోవచ్చునని సభ నిర్వాహకులు భావించారు. ఈ ఊహ కారణముగా ఏర్పాట్ల వైపు తగిన శ్రద్ధను ముందు నుండి చూపలేదు. ఈ విషయాన్ని గూర్చి నేను గత శుక్రవారం నాడే తెలియజేశాను. కాని ఈ సంవత్సరం వార్షిక బహిరంగ సభ ఇన్షా అల్లాహ్ నిర్వహించబడును అని వారికి తెలియజేయగానే వారు త్వరత్వరగా ఏర్పాట్లను ప్రారంభించారు. కాని ఈ ఏర్పాట్లను చూసినచో ఖచ్చితమైన నమ్మకముతో ఏర్పాట్లు చేసినట్లు అనిపించడం లేదు. నిర్వాహకులే ఇలా శ్రద్ధను చూపించనిచో సేవకులు కూడ అశ్రద్ధతోనే ఉంటారనే ఒక చింతన నాలో కల్గింది. కాని అల్లాహ్ తాలా దయ వలన ఏర్పాట్లన్ని పూర్తి అవుతాయని, అందుకు తగిన సేవకులు అందుబాటులోకి వస్తారనే నమ్మకం నాకు బలంగా ఉన్నది. ఈ కారణం చేతనే ఒకవేళ మీరు ఇలా అనుమానంతో పని చేస్తున్నచో, జల్సా నిర్వహించబడుతుందా? లేదా? అని అపనమ్మకాన్ని కల్గియున్నచో మీ బదులుగా ఇతరులకు నిర్వాహణ బాధ్యతలు అప్పగించెదను అని ఒక సందర్భములో నేను నిర్వాహకులను మందలించ వలసి వచ్చింది. మొత్తానికి నా మందలింపు వారిని చలించునట్లుగా చేసింది. ఆ తరువాత వేగంగా పనులు చేయడం ప్రారంభించారు. మొత్తానికి ఆలస్యముగా పనులు ప్రారంభమైనప్పటికి క్రింది స్థాయి స్వచ్ఛంధ సేవకులు, ఉద్యోగస్తులు నలువైపుల నుండి జల్సా పనులను చేపట్టుటకు చేరుకున్నారు. వాస్తవానికి క్రింది స్థాయి సేవకులే ముఖ్య పాత్ర పోషించువారు. ఇంకా పిలుపు రావడం లేదని ఒకవైపు వారు ఆందోళనలోనే ఉన్నారు. మొత్తానికి జల్సా పనులలో పాలు పంచుకోవడం కోసం వరసల కొద్ది సేవకులు ముందుకు వచ్చారు. కాని జల్సా తక్కువ స్థాయిలో నిర్వహించడం వలన సేవకులను ఏ విధముగా ఎంచుకోవాలన్నది ఒక ప్రశ్నార్థకముగా మారిపోయింది. ఇందుకోసం కూడ పురుషుల నుండి, మహిళల నుండి కొందరిని ఎంచుకున్నారు. మహిళలు కేవలం 5% మందినే ఎంచుకున్నారు. పురుషుల విభాగంలో సుమారు 3వ వంతును తగ్గించారు. మిగిలిన వారు తమకు సేవ చేయు అవకాశంను కల్పించలేదని, తమను డ్యూటిల కోసం ఎంచుకోలేదని బాధ పడ్డారు. కావున మహిళలకు, బాలికలకు, ఎందుకనగా బాలికలు కూడ డ్యూటిలు ఇస్తుంటారు. పురుషులకు అందరికి ఈ సందర్భమున తెలియజేయునదేమనగా అల్లాహ్ తాలా మీ సంకల్పాలను చూస్తాడు. వాటికి అనుగుణముగానే ప్రతిఫలములను అందిస్తుంటాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు సేవచేయాలనే మీ సంకల్పం పూర్తిగావించబడింది. కొన్ని కారణాల వలన మీకు సేవచేయు భాగ్యము లభించకున్నను అల్లాహ్ తాలా మీ సంకల్పం దృష్ట్యా ప్రతిఫలమును మీ నుండి దూరం చేయడు. మొత్తానికి సేవ చేయాలనే సంకల్పమును కల్గియున్న వారందరికి అల్లాహ్ తాలా ఉత్తమ ప్రతిఫలమును అందించుగాకా!. అని దుఆ చేస్తున్నాను.

రెండవది జల్సా పూర్తి అయినా తరువాత వివిధ శాఖలలో పని చేసిన, ఇంకా చేస్తున్న సేవకులకు జల్సా ముగిసిన తదుపరి శుక్రవారం కృతజ్ఞతలు తెలియ జేయడం కూడ నా అలవాటు. సేవలు అందించిన వారికి, సేవ దృక్పథంను పూర్తిచేయుటకు ప్రయత్నించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రపంచ నలుమూలల నుండి లేఖలు వ్రాస్తున్నారు. నాకు కూడ లేఖలు వ్రాస్తున్నారు. వర్షాల కారణంగా పార్కింగ్‌లో నుండి కార్లు బయటికి వెళ్ళడం కూడ చాలా కష్టతరంగా మారింది. ఆ సమయంలో సేవకులు అందించిన ప్రత్యేక సేవలు మరియు వారు ప్రదర్శించిన అసాధారణ మమకారం వర్ణనాతీతం. అనేకులు బురదలో నుండి కార్లను పైకి లేపి బయటికి తీసుకవచ్చారు. ఇతర శాఖలలో పనిచేయు సేవకులు కూడ తమ విరామ సమయంలో ఇందుకోసం ముందుకు వచ్చి సహకరించారు. మేము కూడ పాల్గొన్నామని కొందరు నాకు లేఖలు వ్రాసారు. మొత్తాని అక్కడి పార్కింగ్ స్థితిని చూసి ఆ తరువాత మరొక చోట పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. మొత్తానికి మొదటి రోజు, రెండవ రోజు, రెండవ రోజు మధ్యాహ్నం వరకు పార్కింగ్ చేసిన కార్లు బయటికి రావడం చాలా కష్టతరమైనది. ఆ సమస్యను కెమరా చిత్రీకరించింది. ఆ

దృశ్యాలను ఎం.టి.ఏ ప్రపంచానికి కూడ చూపించింది. ఈ దృశ్యాలను చూసిన అహ్మదీయులు మరియు ఇతరులు చాలా ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. అహ్మదియేతరులు, ముస్లిమేతరులు ఈ దృశ్యాలను చూసి నేటి ప్రపంచంలో ఇలాంటి దృశ్యాలు కనిపించడం నమ్మశక్యం కావడం లేదని తెలిపారు. అధికారులు, సేవకులు అందరు కలిసి మెలసి బురదలో నుండి కార్లను బయటికి తీయడం కోసం బురదలో తలమునకలైనారు. వీరు జిన్నాతుల వలే పనులు చేశారు. ఇంతగొప్పవారిని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌కు అందించాడు.

అదే విధముగా ఇతర శాఖలను చూసినచో పరిసరాలను పరిశుభ్రముగా ఉంచునట్టి శాఖ, వంటలు వండడం, రొట్టెలు చేయడం. అన్నిటి కంటే ముఖ్యమైన శాఖలు జల్సా ప్రాంగణమును సిద్ధం చేయడం. టెంట్‌లు వేయడం, గుర్తులు వేయడం. మందపాటి కాలీనులను పర్చడం వంటి ప్రారంభపు జల్సా పనులను పూర్తి చేయుటకు నిరంతరాయముగా కొన్ని వారముల పాటు సేవకులు పాల్గొన్నారు. ఇక ఆయా ప్రాంగణాలను, సమాగ్రిని చుట్టి ఆ ప్రాంతాన్ని చదును చేయడం వంటి పనులు కూడ కొనసాగుతున్నాయి. ఇందుకోసం కూడ సేవకులు నిరంతరంగా వస్తున్నారు. ఆయా శాఖల వారు అందిస్తున్న సేవలను ఎం.టి.ఏ ప్రత్యక్ష ప్రసారాల ద్వారా చూస్తున్న ప్రపంచీకులు చాలా ప్రభావితులవుచున్నారు. ఇక్కడికి వచ్చిన అతిథులు కూడ కృతజ్ఞత పూర్వక భావాలను వ్యక్తపర్చుతున్నారు. ఎం.టి.ఏ కూడ ప్రపంచానికి అనేక అద్భుత దృశ్యాలను చూపించింది. ఇందుకోసం అనేక కార్యక్రమాలను సిద్ధం చేసుకున్నది. చాలా కృషితో కార్యక్రమాలను నిర్వహించి, అద్భుతమైన దృశ్యాలను చూపిస్తూ ఎం.టి.ఏ తన బాధ్యతను నెరవేర్చినది. ఎం.టి.ఏ కేవలం జల్సా కార్యక్రమాలనే ప్రపంచానికి చూపించడం కాకుండా వివిధ దేశాలలో సామూహికముగా జల్సా వింటున్న అహ్మదీయుల అనేక దృశ్యాలను ఇక్కడి వారికి మరియు ప్రపంచీకులందరికి కూడ చూపించింది. మొత్తానికి జల్సా ప్రారంభపు దశ నుండి సేవకులు అందిస్తున్నటు వంటి సేవలను, ఆ తరువాత జల్సా కార్యక్రమాలను, జల్సా కొనసాగుచున్న తరుణంలో ఉలమాల ఉపన్యాసములు, క్రమశిక్షణ కార్యక్రమాలు వంటి వాటితో పాటు జల్సా తరువాత ముగింపు కార్యక్రమాలను ఎం.టి.ఏ చూపించినది. ఈ దృశ్యాలను చూసిన ప్రపంచ అహ్మదీయులు, ముస్లిమేతరులు అందరు ఆశ్చర్యపోయారు. ఆపై ఈ దృశ్యాలను తమకు చూపించి నందుకు కృతజ్ఞతలు కూడ తెల్పుచున్నారు. ఈ ఎం.టి.ఏ ఒక అంతర్జాతీయ్య కుటుంబ దృశ్యాన్ని చిత్రీకరించినది.

కావున నేను పురుష మరియు మహిళ సేవకులందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో కూడ ఒక్కసారిగా ఏర్పాట్లు చేయడం వారికి ఒక సవాలుగా మారింది. పైగా వీటికి తోడు వర్షం కూడ. ఇన్ని ఆటంకాలు ఎదురైనప్పటికి అందరు ఎంతో పట్టుదలతో సేవలందించారు. జల్సా డ్యూటీల హక్కులు నెరవేర్చారు. ఈ జల్సా కార్యక్రమాలను చూసిన ప్రపంచీకులందరి వైపు నుండి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఎన్నో కృతజ్ఞత భరిత లేఖలు నాకు వస్తున్నాయి. సేవకులకు కృతజ్ఞతలు తెల్పిన తరువాత ఇంతకు ముందు కొనసాగుచున్న అంశాలనే జుమా ప్రసంగముగా కొనసాగించాలని భావించాను. కాని ప్రపంచపు వివిధ దేశాల నుండి జల్సా ప్రభావాలు మరియు వాటి ఉత్తమ ఫలితాలు. అహ్మదీయులు, అహ్మదీయేతరుల నుండి పెద్ద సంఖ్యలో ఉద్వేకభరిత లేఖలు రావడం వలన ఈ సంవత్సరం కూడ గత సంవత్సరం వలే జల్సా శుభములు, అనుగ్రహాలను నేటి జుమాలోనే ప్రసంగించాలని నిశ్చయించుకున్నాను. అన్నింటిని వివరించలేను. కావున కొన్నింటిని మాత్రమే ఉదాహరణగా చదివి వినిపిస్తాను.

ఈ సంవత్సరం ఒక ప్రత్యేక ఏర్పాట్లతో నిర్వహించబడిన ఈ జల్సా అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాల ద్వారాలను ఎంత గొప్ప స్థాయిలో తెరిచిందనగా వాటిని చూసి మానవుడు కృతజ్ఞత భావంతో అతని ముందు మోకరిల్లుటకు ప్రాధాన్యత నిచ్చును. ఇలాంటి పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా మనం లెక్కించలేనన్ని శుభములను కురిపిస్తున్నాడు. అందరు ఒక కార్యక్రమము తప్పినట్లుగా భావించారు. అది అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించు బైఅత్ కార్యక్రమము. ఈ సంవత్సరం చాలా మంది ఆ కార్యక్రమము కోసం ఎదురు చూడసాగారు. కాని ఈ పరిస్థితుల దృష్ట్యా బైఅత్ కార్యక్రమము చేపట్టలేక పోయాము.

ఇప్పుడు నేను కొన్ని నివేదికలను, కొంత మంది మనోభావాలను మీ ముందు చదివి వినిపిస్తాను. ఈ సంవత్సరం మొదటి సారిగా ప్రత్యక్ష ప్రసారాల ఆధారముగా అనేక ప్రాంతాల జమాఅత్ సభ్యులు జల్సాలో పాల్గొన్నారు. అనగా వారు తమ తమ ప్రాంతాలలోనే కూర్చొని జల్సాలు వింటున్నారు. ఆయా దృశ్యాలను ఇక్కడి జల్సా ప్రాంగణంలోని పరదాల సహాయవతో వారిని మనం చూడసాగాము. యు.కేలో 5 ప్రాంతాలలో సామూహిక పరంగా ఇలాంటి ఏర్పాట్లు చేయడమైనది. మరి కొన్ని దేశాలలో చాలా గంటల సమయం వ్యత్యాసం ఉన్నప్పటికి కూడ సామూహికముగానే వారు కూడ అక్కడ కూర్చొని జల్సా కార్యక్రమాలను వీక్షించసాగారు. ఇలా సామూహికముగా ఆయా ప్రాంతాల నుండి జల్సాలో పాల్గొన్న దేశాలు ఆస్ట్రేలియా, ఇండోనేషియా, ఘోయిటే మాలా, బంగ్లాదేశ్ మొ॥నవి గలవు. యు.కే గాకుండా 22 దేశాల నుండి 37 ప్రాంతాల జమాఅత్ సభ్యులు ప్రత్యక్ష ప్రసారాల ద్వారా జల్సాలో పాల్గొన్నారు. మహిళల వైపు నుండి ఈ సంవత్సరం మొదటి సారిగా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలు కొనసాగాయి. ఫలితముగా మహిళలు కూడ చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఒక అంచనా ప్రకారం మహిళల కార్యక్రమపు సమయంలో, మహిళల ఉపన్యాసాల సమయంలో సుమారు 30 నుండి 35 వేల మంది వరకు మహిళలు ఆయా కార్యక్రమాలను విన్నట్లు, చూసినట్లు సమాచారం. అలా పాల్గొన్న దేశాలలో అమెరికా, కెనడా, ఘోయిటే మాలా దేశాలలో ఒక దేశంలో రెండు చోట్ల, మరొక దేశంలో మూడు చోట్ల, మరొక దేశంలో నాలుగుచోట్ల సెంటర్‌లను ఏర్పాటు చేసి వినిపించడం, చూపించడం జరిగింది. అదే విధముగా గయాన, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, బంగ్లాదేశ్, మారిషేష్, కబాబీర్, ఇండియా, బుకీనా ఫాసూ, గానా, నైజీరియా, గాంబియా, తంజానియా, ఫ్రాన్స్, స్విజర్లాండ్, జర్మనీ, స్వీడన్, బెల్జియం, ఫెన్‌లాండ్, హాలెండ్ మొ॥ దేశాలు.

నైజీరియాకు చెందిన ఒక అహ్మదీయేతర మిత్రులు ఈసా గారు జల్సా యొక్క మూడు రోజులు నా ప్రసంగాలు వినడానికి అక్కడి మన మిషన్‌కు వచ్చేవారు. వారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు: గతంలో నేను అహ్మదియ్య జమాఅత్ ఇస్లాంకు విరుద్ధముగా నడుచుకుంటుందని చెప్పుకొంటుండగా విన్నాను. వారు మస్జిద్‌లో టీ.విని అమర్చుతారు. ఆ చర్య ఏ మాత్రం సమంజసం కాదని భావించే వాడిని. కాని జల్సా కార్యక్రమాలు విన్న తరువాత నాకు అర్థమైన విషయమేమనగా, ఒకవేళ అహ్మదీయులు కలిసికట్టుగా ఉన్నట్లు ప్రపంచ ముసల్మాను లందరు కలిసి మెలసి ఉండి, ఇస్లాం సందేశాన్ని వ్యాపింపజేయుచున్నచో ముసల్మానులు ఎంతటి శక్తివంతులు గూర్చి తప్పుగా మాట్లాడుటకు ఎవరు కూడ సహసించని శక్తివంతులుగా ఎదిగిపోతారు. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఐక్యత, ఐక్యమత్యంను నేను జల్సాలో చూశాను. నా దృష్టిలో ఇది సత్యతకు నిదర్శనం.

మరల జెంబియాలో మన నూతన అహ్మదీయులే గాకుండా అహ్మదీయేతరులు కూడ జల్సా కార్యక్రమాలను వీక్షించడానికి వచ్చారు. ఒకచోట 35 మంది అహ్మదీయేతరులు సమావేశమైనారు. ఒక క్రైస్తవ ఉపాధ్యాయుడు జల్సా కార్యక్రమాలను చూసిన తరువాత తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు: ఈ రోజు నేను జల్సా కార్యక్రమాలను చూసి చాలా ఆశ్చర్యపోయాను. ఈ రోజే నాకు ఇస్లాం బోధనలను గూర్చి అవగాహన కల్గినది. నా అనుభవం, జ్ఞానం రెండు ఇస్లాం స్వచ్ఛమైన ధర్మమని సాక్ష్యమిస్తున్నాయి. నిస్సహాయులకు సహాయం అందించు ఇలాంటి ధర్మము నేడు ప్రపంచంలో మరెక్కడ లేదు. చాలా విషయాలను నేను నేర్చుకోగలిగాను.

ఆ తరువాత గేబూన్‌కు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: ఒక ముస్లింమేతర పోలీస్ తన శ్రీమతితో కలసి జల్సా కార్యక్రమాలు వినడానికి మన మిషన్ హౌజ్‌కు వచ్చారు. అంతకు ముందు వారు జమాఅత్ విషయంలో ఏ మాత్రం ఆసక్తి చూపేవారు కాదు. కాని జల్సా ఉపన్యాసములలో ఒక లిబ్నాన్ పౌరుడు అహ్మదియ్యత్ స్వీకరించిన ఘటనను విని జల్సా తరువాత ఎం.టి.ఏను చూడడానికి ఏమి చేయాలి? అని అడిగారు. అందుకు నేను వారికి వివరాలు తెలిపాను. అంతేగాకా యూటూబ్ ద్వారా కూడ ఎం.టి.ఏ చూడవచ్చునని తెలిపాను. అందుకు వారు వెంటనే తన మొబైల్ ఫోన్‌లో యూటూబ్ చానల్ తెరిచి ఫ్రెంచ్ భాషలో జల్సా కార్యక్రమాలను వినసాగాడు. ఆపై మరల ఇలా అన్నాడు. ఇక నేను ఈ చానల్ ద్వారా అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి మరికొన్ని విషయాలను తెలుసుకుంటాను.

నైజీరియాకు చెందిన ఒక అహ్మదీయేతర మిత్రుడు జల్సా కార్యక్రమాలను చూసిన తరువాత ఇలా అన్నాడు: జల్సా కార్యక్రమాలు చూసిన తరువాత ప్రపంచంలో ఏదేని స్వచ్ఛమైన ముస్లిం వర్గము ఉన్నచో అది కేవలం అహ్మదియ్య ముస్లిం వర్గమే అని అర్థమైనది. నేను కూడ అతి తొందరలోనే జమాఅత్‌లో చేరిపోతాను. మరొక అహ్మదియేతర మిత్రుడు జల్సాను గూర్చిన తన అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపాడు: నిశ్చయముగా ఈ జమాఅత్ స్వచ్ఛమైన జమాఅత్, విశ్వాసుల జమాఅత్ అని గుర్తించాను. తీవ్ర వర్షంలో కూడ సేవకులు తమ సేవా కార్యక్రమాలలో నిమగ్నమై, అతిథులకు సౌకర్యాలను చేకూర్చుతూ ఉండడాన్ని నేను చూశాను.

అదే విధముగా మహిళను ఉద్దేశించి నేను చేసిన ప్రసంగానికి చాలా ప్రభావితులైనారు.

జపాన్‌కు చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: హిరోషిమా ప్రాంతానికి చెందిన ఒక అహ్మదీయేతర జపాని మిత్రుడు మషీమా ఔసామూ గారు వీరు నేను హిరోషిమా పర్యటనకు వెళ్ళినప్పుడు ఆతిథ్యం అందించారు, పైగా 2017 నాటి శాంతి సదుస్సులో కూడ పాల్గొన్నారు. తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: ఇప్పుడు నేను జల్సా చూస్తున్నాను. నేటి ఆగష్టు 6వ తేది నాటి జుమా ప్రసంగంను కూడ విన్నాను. ఆ సమయంలో జపాన్ కోసం జమాఅత్ చేసిన సేవలు నాకు గుర్తుకువచ్చాయి. జమాఅత్ అహ్మదియ్య రెండవ ఖలీఫా గారు ఆగష్టు 10, 1945వ సం॥లో హిరోషిమాలో పరమాణు బాంబు దాడి జరిగినప్పుడు ఆ దాడిని ఖండించారు. ఆ సమయంలో హిరోషిమా కోసం ఖండించిన వారిలో మొదటి ఖండన అది. ఆ తరువాత ప్రస్తుత ఖలీఫా గారు హిరోషిమా పర్యటనకు వచ్చారు. ఆ సమయంలో వారు శాంతి సామరస్యతలపై ఇచ్చిన ప్రసంగం చాలా ప్రత్యేకతను సంతరించుకున్నది. నేడు హిరోషిమాలో ఎం.టి. ఏ కార్యక్రమాలను చూస్తుండగా ఏ విధముగానైతే ఎం.టి.ఏ ఆఫ్రీకా చానల్ ప్రారంభమైనదో అదే విధముగా ఎం.టి.ఏ జపానీ చానల్ కూడ త్వరలో ప్రారంభం కావాలని ఆకాంక్ష నాలో కల్గుచున్నది. మరొక విషయమేమనగా, జల్సా కార్యక్రమాలను, ప్రపంచంలో ఉన్నటు వంటి అహ్మదీయుల ఐక్యతను చూసినచో నా మనస్సులో ఒక కోరిక పెరిగిపోతుంది. అదేమనగా ప్రపంచాన్ని ఒకే వేధికపైకి తీసుకరావడం కోసం మరియు ప్రపంచంలో శాంతి, సామరస్యతలను స్థాపించడం కోసం అహ్మదియ్య జమాఅత్ పోషిస్తున్న ప్రధాన పాత్ర ఎంతో కీలకం.

లుసాకా జేంబియా నుండి ఒక అహ్మదీయేతర ఉపాధ్యాయుడు ఇలా తెలిపాడు: నేడు మేము మీ ఖలీఫా నుండి ఒక విషయాన్ని నేర్చుకున్నాం. అదేమనగా ఇస్లాంలో మహిళలకు పూర్తి స్వతంత్రపు హక్కు గలదు. మహిళలకు ఇస్లాం వివాహ సమయంలో తమ ఇష్టానుసారంగా వరుడును ఎన్నుకొను హక్కును కల్పించింది. కాని కొన్ని సమాజాలలో బలవంతముగా వివాహాలు జరుపుతుంటారు. మానవ హక్కులను గూర్చి ఏ మాత్రం పట్టించుకోరు. మరల ఇలా తెలిపారు: మహిళ హక్కుల విషయంలో నొక్కిచెప్పింది కేవలం ఒక్క ఇస్లాం ధర్మము మాత్రమే. పురుషులకు ఒకటి కంటే ఎక్కువ వివాహాలు చేసుకోవడానికి ఇస్లాం అనుమతి ఇచ్చినప్పటికి న్యాయబద్ధతను వీడకూదని హెచ్చరించింది. ఒకవేళ న్యాయ బద్ధతను కొనసాగించలేక పోయినచో ఒకే వివాహంతో సరిపెట్టుకొమ్మని ఆదేశించినది. ఇది చాలా అదర్శవంతమైన బోధన. అహ్మదియ్య జమాఅత్‌యే ఈ బోధనలకు ప్రతీకా.

మరల నైజీరియాకు చెందిన తైసావా ప్రాంతపు ఒక అహ్మదీయేతర మిత్రుడు మామిన్ ఘాలి గారు ఇలా తెలిపారు: నేను మొదటి సారిగా జల్సా కార్యక్రమాలను వీక్షించాను. చాలా ప్రభావితుడిని అయ్యాను. ఈ ఉదాహరణను ఇతర ముస్లింలు కూడ అనుసరించినచో ప్రపంచంలో ముస్లింలు చాలా శక్తివంతులుగా ప్రగతి పథంలో ముందుకు సాగిపోతారు. నైజీరియాకు చెందిన మరొక అహ్మదీయేతర ఇంజనీయర్ ఉసామా గారు ఇలా తెలిపారు: అన్నిటి కంటే ఎక్కువ ప్రభావ పర్చిన విషయమేమనగా, వివిధ దేశాల నుండి సభ్యులు పాల్గొనడం, వివిధ వ్యక్తులు, వివిధ భాషలు, సాంసృతులు సాంప్రదాయాలు ఉన్నప్పటికి అందరు విధేయతను చూపిస్తున్నారు. కరోనా వంటి భయంకర మహామ్మారి ఉన్నప్పటికి ఎన్నో జాగ్రతలు తీసుకుంటూ ఏర్పాట్లు చేయడం ఎంతో అమోఘనీయం.

నైజీరియా అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: ఒక అహ్మదియేతర మహిళ అతిథురాలు మరియం గారు ఇలా తెలిపారు: నేడు అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి ప్రసంగంను విన్న తరువాత నాకు మహిళల హక్కులు మరియు మహిళల బాధ్యతలను గూర్చిన సరైన అవగాహన కల్గింది. ఇక్కడ ఆఫ్రీకాలో మహిళలు ఎంత ధారుణమైన జీవితాన్ని జీవిస్తున్నారనగా అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు వాటిని అంచన వేయలేరు. పైగా జమాఅత్ ఆచరణలు జమాఅత్ బోధనలకు అనుగుణముగానే ఉన్నాయి. మరల ఇలా వ్రాసారు: ఒకవేళ అహ్మదీయుల ఆచరణలు వారి వాక్కులకు అనుగుణముగా ఉన్నచో వారిని మించిన గొప్ప ప్రజలు మరెవ్వరు ఉండరు. కావున ప్రతి అహ్మదీ తమ తమ కుటుంబ సభ్యులకు ఈ బోధనలను గూర్చి తెలుపవలెను. అంతేగాని వీటిని ప్రసంగాల వరకే పరిమితం చేయడకూదు. అప్పుడే ఇతరులపై చూపిన ఇస్లాం బోధనల ప్రభావం చెరిపి పోకుండా స్థిరముగా ఉండగలదు.

నైజీరియాకు చెందిన ఒక అహ్మదీయేతర మిత్రుడు ఫరీద్ మూసా గారు ఈ విధముగా తెలిపారు: వారు కూడ మహిళను గూర్చి చేసిన ప్రసంగంను గూర్చియే కొనియాడారు. అదే విధముగా మరొక అహ్మదీయేతర మిత్రురాలు మరియం ఇల్యాస్ గారు ఇలా తెలిపారు: మహిళ హక్కులను గూర్చి అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారు తెల్పిన విషయాలన్నియు ఇస్లామీయ బోధనలని నాకు తెలిసినప్పుడు నేను మహిళగా జన్మించినందుకు గర్వపడ్డాను. ఈ విషయాన్ని మహిళలందరు అర్థం చేసుకున్నచో ఎంత బాగుండునో. ఈ ప్రపంచమే స్వర్గమును తలపిస్తుంది.

నైజీరియాకు చెందిన ఒక అహ్మదీయేతర అతిథురాలు నఫీసా ఆదిమోస్ గారు ఇలా తెలిపారు: నేను మొదటి సారిగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారి ప్రసంగాన్ని విన్నాను. సయ్యిదినా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలకు కల్పించిన హక్కులను నేడు ప్రపంచంలో ఎవరైన ఆచరిస్తున్నారా? అని చూసినచో అది కేవలం అహ్మదియ్య జమాఅత్‌యే అని అర్థమవుతుంది. కావున నేను మరల అహ్మదీయ్య పురుషులకు, మహిళలకు తెల్పునదేమనగా, ఇది చాలా ఆలోచించ వలసిన విషయం. మీ వ్యవహారాలను మీ కుటుంబాలలో మంచిగా ఉండునట్లు చూసుకోండి, అంతేగాని ప్రపంచాన్ని మోసం చేయకండి.

అమీర్ సాహెబ్ నైజీరియా ఇలా వ్రాసారు: ఒక అహ్మదీయేతర మిత్రుడు అల్ హాజ్ హుస్సేన్ గారు, వృత్తి పరంగా వ్యాపారులైనందున చాలా బిజీగా ఉంటారు. కాని వారిని జల్సా కార్యక్రమాలను చూడడానికి ఆహ్వానించినప్పుడు వారు ఆహ్వానాన్ని స్వీకరించారు. జల్సా తరువాత వారు ఇలా తెలిపారు: నేను కేవలం నామమాత్రముగానే జల్సాలో పాల్గొనడానికి వచ్చాను. బహుశా అది జాతరలాగా ఉంటుందని భావించాను. కాని నేను జల్సా కార్యక్రమాలను చూడగానే నా ఆలోచనలు పూర్తిగా మారిపోయాయి. అందుకే మూడు రోజులు వరుసగా జల్సా కార్యక్రమాలను వీక్షించడానికి తప్పకుండా రావాలని నిశ్చయించుకున్నాను. అన్నిటి కంటే ఎక్కువగా నన్ను జల్సా పరిసరాలు ఆకట్టుకున్నాయి. సేవకులు చేస్తున్న సేవలను చూసినచో వారి ధార్మిక ఉత్సాహామే వారికి మనోధైర్యాన్ని ఇస్తుందని అర్థమైపోయింది. వాస్తవానికి చూసుకున్నచో ఏ ప్రాపంచిక వ్యక్తులు కూడ ఇలాంటి సేవలు చేయలేరు.

గనికనాకరీకి చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఇలా తెలిపారు: కండియా రీజన్‌కు చెందిన ప్రాంతీయ మిష్నరి ఇలా తెలిపారు: ప్రాంతీయ మేయర్‌కు జల్సా కార్యక్రమాలను వీక్షించడానికి ఆహ్వానించగా, వారు అనారోగ్యముతో ఉన్నారని, వారి తమ కుమారుడిని పంపిస్తానని సమాధానం ఇచ్చారు. వారి కుమారుడు వచ్చిన సమయంలో నేను మహిళలను ఉద్ధేశిస్తూ ప్రసంగిస్తున్నాను. పైగా అక్కడ విద్యుత్ కూడ వస్తూ పోతూ ఉండేది, ఇది వర్షాకాలం. ఈ వర్షా కాలంలో ఒకవేళ విద్యుత్ పోయినచో తిరిగి రావడానికి చాలా సమయం పడుతుంది. మొత్తానికి వారు ఇలా తెలిపారు: కార్యక్రమము ప్రారంభము అవుతుండగానే కరెంట్ పోయింది. అతిథుడు కూడ వచ్చాడు. జనరేటర్ కూడ లేకుండెను. మరల మిష్నరి గారు ఇలా తెలిపారు: ఆ సమయంలో మేము అల్లాహ్ తాలాతో ఓ అల్లాహ్ ! జమాఅత్ సత్యతను చూపించుటకు ఒక అద్భుతాన్ని ప్రదర్శిస్తూ కరెంట్ వచ్చునట్లు చేయుము అని దుఆ చేశాము. అలా మేము మనస్ఫూర్తిగా దుఆ చేశాము. హుజూర్ ప్రసంగించుటకు డైస్ వద్దకు వస్తుండగానే కరెంట్ వచ్చింది. వారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఈ కాలపు మసీహ్ సేవకుల దుఆలను స్వీకరించి, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఇస్లాం సత్యము కొరకు ఒక నిదర్శనమును ప్రదర్శించాడు. ఫలితముగా మా అతిథి హృదయంలో చాలా మంచి ప్రభావం పడింది. ఆశ్చర్యకర విషయమేమనగా హుజూర్ గారి ప్రసంగం పూర్తి కావడంతోనే మరల కరెంట్ పోయింది. పైగా అతిథి కూడ ఇలాంటి మంచి ప్రసంగాన్ని తాను ఎప్పుడు వినలేదని, జమాఅత్‌ను గూర్చి ముసల్మానులు చేస్తున్న ప్రచారం తప్పుడు ప్రచారమని అర్థమైందని కూడ తెలిపాడు.

కేమ్రాన్ నుండి అక్కడి మోఅల్లిమ్ గారు ఈ విధముగా వ్రాసారు: కేమ్రాన్ ఉత్తర దిశలో ఉన్నటు వంటి మర్వా నగరపు ప్రక్కన ఉన్న ఒక గ్రామ సర్పంచ్ అహ్మదీయేతరుడైన అల్ హాజ్ ఉస్మాన్ గారు జల్సా సాలాన కార్యక్రమాలను ఎం.టి.ఏ ఆఫ్రీకా ద్వారా వీక్షించి ఇలా తెలిపారు: ఇమాం మహ్ది అవతరించినప్పుడు ప్రపంచం మొత్తం వారిని చూస్తుందని మేము బాల్యం నుండి వింటూ వచ్చాము. ఈ రోజు జల్సా కార్యక్రమాలను చూసిన తరువాత ఈ జమాఅత్ నిజానికి ఇమాం మహ్ది జమాఅత్‌యే అని అర్థమైంది. ఈ జమాఅత్‌ను నేడు ప్రపంచం మొత్తం చూస్తున్నది. అనేక దేశాల ప్రజలు ఎం.టి.ఏ ద్వారా ఈ జల్సాలో పాల్గొన్నారు. పైగా జమాఅత్ ఇమాంను చూస్తున్నారు, వారి ప్రసంగాలను వింటున్నారు. దేవుని ప్రవక్త భవిష్యవాణి పూర్తి గావడాన్ని నేడు చూస్తున్నాము.

మాలి అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: జల్సా కార్యక్రమాలను చూసి బైఅత్ చేయు విషయంను గూర్చి. కేథా నగరానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు ఉమర్ బారి గారు ఫోన్ చేసి ఈ విధముగా తెలిపారు: నేను అహ్మదీయుడిని కాదు.

అయిన కూడ కేవలం నేను ఒక్కడినే గాకుండా నా కుటుంబ సభ్యులతో కలసి మేము జల్సా కార్యక్రమాలను ఎంతో శ్రద్ధతో చూశాము, విన్నాము. ప్రత్యేకించి వర్తమాన ఖలీఫాగారు ప్రసంగిస్తున్న సమయంలో మధ్య మధ్యలో నినాదాలు పలుకు తున్నప్పుడు మేము కూడ ఉత్సాహంతో ఆ నినాదాలకు సమాధానాలు అంతే ఉత్సాహంతో ఇచ్చాము. ఆపై ఉమర్ బారి గారు మరల ఇలా తెలిపారు: అతి త్వరలో వారు కుటుంబ సభ్యులతో మిషన్ హౌజ్‌కు వచ్చి ఇన్షా అల్లాహ్ జమాఅత్‌లో కలుస్తామని తెలిపారు.

ముబల్లిఘ్ ఇంచార్జ్ కేమ్రూన్ ఇలా తెలిపారు: కేమ్రూన్ యొక్క ప్రధాన ఇమాం దూఆలా ఫారూఖ్ గారు ఇలా తెలిపారు. నేను ఎం.టి.ఏ ఆఫ్రీకా ద్వారా జల్సా కార్యక్రమాలను విన్నాను. ఉపన్యాసాలను కూడ విన్నాను. ప్రజలు జమాఅత్ సభ్యులను అవిశ్వాసులని, ఉగ్రవాదులని ప్రచారం చేస్తున్నారు. కాని వారి తప్పుడు ప్రచారానికి సమాధానంగా జల్సా వేదికపై పెద్ద పెద్ద అక్షరాలలో ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం సూక్తిని వ్రాసిఉన్నది. కావున ఇకపై ఎం.టి.ఏ ద్వారా జమాఅత్‌ను గూర్చి తప్పుడు ఆరోపణలు ఇన్షా అల్లాహ్ దూరమవుతున్నాయి.

తంజానియా అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: ఓరుషా రీజన్‌కు చెందిన ఒక అహ్మదీయేతర మహిళ అతిథు రాలు జాబూ గారు ఈ విధముగా తెలిపారు: నేను మొదటి సారిగా జల్సా కార్యక్రమాలను వీక్షించాను. ఇంతటి ప్రశాంత కరమైన వాతవరణంలో సమావేశాలు నిర్వహించడంను నేను ఎన్నడు చూడలేదు. సాధారణముగా జల్సాలో అల్లరులు, అరుపులు వినిపిస్తుంటాయి. ప్రజలను మభ్యపెట్టడం కోసం రకరకాల నవ్వుల కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. కాని ఈ జల్సాలో అలాంటి కార్యక్రమాలు ఏమి కనబడలేదు. ప్రతి కార్యక్రమములో ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను గూర్చి తెలుపడం జరిగింది. నిస్సందేహముగా అహ్మదీయులు తమ ఖలీఫా పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ఉదాహరణలు ప్రపంచంలో మరెక్కడ కనిపించవు.

మరల కేమ్రూన్ నగరానికి చెందిన మారువా ప్రాంతీయ ముఖ్యాధికారి జల్సా కార్యక్రమాలను వీక్షించిన తరువాత ఇలా అన్నారు. అనేక భాషలలో జల్సా కార్యక్రమాలను అనువాదించడం కేవలం జమాఅత్‌కు సాధ్యము. వీటి ద్వారా ప్రజలు ప్రయోజనంను పొందుతున్నారు. నేను కూడ ప్రయోజనాన్ని పొందాను. జమాఅత్‌ను గూర్చిన అవగాహన నాలో కూడ పెరిగింది. ఎం.టి.ఏ ఒక శుభం. ఇకపై నేను కూడ కేబుల్ కనేక్షన్ తీసుకోని ఇంట్లో కూర్చొని ఎం.టి.ఏ ను వీక్షిస్తాను. అన్యులు కూడ ఎం.టి.ఏ నుండి లాభాన్ని పొందుతున్నారు. ధార్మిక సంపదను పొందాలనుకునే వారు ఈ ఎం.టి.ఏ నుండి సంపదను పొందుతున్నారు. ఒకవేళ ఆధ్యాత్మిక పరంగా అభివృద్ధి చెందవలసి వచ్చినచో ఇదే అభివృద్ధికి మూలం. కావున అహ్మదీయులు కూడ ఎం.టి.ఏ వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను.

గాబూన్ ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: ఒక నూతన అహ్మదీయుడు ఇలా అన్నారు. నిజానికి చూసుకున్నచో ఇది ప్రపంచం మొత్తానికి సంబంధించిన జల్సా. ఇందులో మేము కూడ పాల్గొన్నాము. ఇతర అనేక దేశాల నుండి కూడ ప్రజలు పాల్గొన్నారు. ఈ విషయం కూడ మన విశ్వాసాన్ని పటిష్టం చేస్తుంది. సమయం చాలా వ్యత్యాసం అయినా కూడ ప్రపంచం ప్రజలందరు జల్సా కార్య క్రమాలను వినడానికి కూర్చొని ఉన్నారు. ఇలాంటి దృశ్యాలను కేవలం అహ్మదియ్యత్ మాత్రమే ప్రవేశపెట్టగలదు. ఇతర ముసల్మానులకు ఇది సాధ్యం కాదు.

జేంబియాకు చెందిన తూర్పు రాష్ట్రం లూసానిగాజి నగరానికి చెందిన ఒక నూతన అహ్మదీయ మిత్రుడు ఇలా తెలిపారు: వీరు తమ ప్రాంతానికి చెందిన ప్రధాన వ్యక్తి కావచ్చును, వారు ఇలా తెలిపారు. మేము క్రైస్తవ ధర్మమును వీడి అహ్మదియ్యత్‌ను స్వీకరించాము. మాగ్రామంలో అహ్మదియ్యత్ ఫిబ్రవరి 2021లో స్థాపించబడింది. ఆ తరువాత అనేక సార్లు అహ్మదీయేతర ఉలమాలు మా గ్రామానికి వచ్చారు. మా మనస్సులో అహ్మదియ్యత్‌కు వ్యతిరేకముగా అనేక అనుమానములను, అపవాదులను నాటుటకు ప్రయత్నించారు. మేము క్రైస్తవులుగా ఉన్నంత కాలం ఎవరు కూడ మమ్ములను పట్టించుకోలేదు. కాని మేము అహ్మదీయత్‌ను స్వీకరించగానే అహ్మదీయేతర ఉలమాలు తమ ధర్మమును సరిచేసుకోవడానికి వచ్చారు. మరల వారు ఇలా తెలిపారు. నేడు మాకు యు.కే జల్సా సాలానను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా చూడునట్టి భాగ్యము లభించినది. మేము మా జీవితంలో ఒక పటిష్టమైన వ్యవస్థతో కూడిన ఒక జల్సాను మొదటి సారిగా చూశాము. మహమ్మారి కాలంలో కూడ ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు జల్సాలో పాల్గొన్నారు. వివిధ దేశాలకు చెందిన అనేక మంది ప్రభుత్వ అధికారులు తమ వీడియో సందేశాలను పంపించారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ జల్సాను చూసిన తరువాత మాలో ఉన్నటువంటి అనుమానములు, అపోహాలు అన్ని తొలిగిపోయాయి. అహ్మదియ్యత్ ఒక చిన్న వర్గము కాదు, ఇది ఒక అంతర్జాతీయ్య జమాఅత్. వర్తమాన ఖలీఫా గారు తమ ప్రసంగంలో మహిళల మరియు ఇతరుల హక్కులను గూర్చి ఇస్లామీయ బోధనల ఆధారముగా తెల్పిన విధానమును చూసినచో మహిళలకు కూడ హక్కులు ఉన్నాయనే విషయం అర్థమైనది. ఫలితముగా ఆశ్చర్యపోయాము. సాధారముగా మహిళలను లెక్కచేయరు. ఇన్షా అల్లాహ్ ఇక్కడ మేము చూసిన దృశ్యాలను, విన్న బోధనలను మేము మా ప్రాంతానికి వెళ్ళి ఇతరులకు కూడ తెలియజేస్తాము. తద్వారా వారికి కూడ విశ్వాసం కల్గుతుంది, పైగావారు వాటిపై ఆచరించుటకు ప్రయత్నిస్తుంటారు కూడ.

మలేషియాకు చెందిన ఒక నూతన అహ్మదీయ మిత్రులు రుసూలీ బిన్ మౌపాసులీ గారు ఇలా తెలిపారు. యు.కే జల్సా సాలాన ను చూసినందునకు నేను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. అతడే నాకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును, వర్తమాన వాగ్దాత ఇమామను గుర్తించు భాగ్యమును కల్పించాడు. నేను యు.కేలో లేకున్నను ఖలీఫా గారిని చూసే మరియు వారి ప్రసంగాలను వినే అవకాశం అందుబాటులో ఉన్నది. ఒకవేళ నేను అహ్మదీయుడిని కానిచో ఈ శుభములను నేను పొందేవాడిని కాదు. ఇక నుండి నేను ఎల్లప్పుడు ఖిలాఫత్ పట్ల విధేయుడిగా, వినమ్రతను కల్గి ఉంటానని వాగ్దానం చేస్తున్నాను.

బ్రెజిల్‌కు చెందిన ఒక మహిళ పిషీలి మార్లిన్ గారు ఇలా తెలిపారు. కొన్ని నెలల క్రితమే వారు బైఅత్ చేశారు. మొదటి సారిగా జల్సా సాలాన కార్యక్రమాలను చూడడం నిజముగా నా అదృష్టముగా భావిస్తున్నాను. భాష అర్థము కాకపోయినా కూడ అనేక విషయాలను తెలుసుకునే, నేర్చుకునే అవకాశం లభించినది. అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును కల్పించినందుకు నేను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

గని బసావుకు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఈవిధముగా వ్రాసున్నారు: గని బసావు జమాఅత్‌కు దూరములో ఉన్నటువంటి కేసీ ప్రాంతానికి చెందిన నలుగురు నూతన అహ్మదీయ మహిళలు 8 కిలోమీటర్ల దూరం నడకనడుస్తూ తమకు సమీపంలో ఉన్నటు వంటి మన్రా జమాఅత్‌కు చేరుకొని జల్సా సాలాన యు.కే కార్యక్రమాలను చూడసాగారు. అక్కడ వారు నా ప్రసంగాన్ని విన్న తరువాత ఇలా అన్నారు: అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మేము అహ్మదియ్యత్‌ను స్వీకరించాము, కాని ఈ రోజు మేము ఖలీఫా గారి ప్రసంగాన్ని విన్న తరువాత ఇన్ని రోజులు మేము ఎంత గొప్ప అనుగ్రహానికి దూరముగా ఉన్నామో అనే విషయం మాకు అర్థమైనది. నేడు అహ్మదియ్యత్‌పై మా విశ్వాసం నూటికి నూరు శాతం బలపడింది. ఇక నుండి ప్రతి శుక్రవారం ఖలీఫా గారి జుమా ప్రసంగం వినడానికి వస్తాము అని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము అని అన్నారు. అల్లాహ్ తాలా ఎలాంటి మార్పులను సృష్టిస్తున్నాడో చూడండి.

గయాన నుండి కూడ జమాఅత్ సభ్యులు ప్రత్యక్ష ప్రసారాల ద్వారా జల్సాలో పాల్గొన్నారు. వారిలో ఒక నూతన అహ్మదియ్యా మిత్రులు ముజఫ్ఫర్ కుయూసీ గారు ఇలా అన్నారు. ఇది నేను వింటున్న మొదటి జల్సా సాలాన కార్యక్రమము. ఇది నాకు ఒక అద్భుత అనుభూతిని అందించినది. నేను అహ్మదీయ్య సోదరులతో కలసి జల్సా వినడానికి కూర్చున్నాను. ఖలీఫా గారిని చూశాను. వారి ప్రసంగాలను విన్నాను. ఇవన్నియు నాకు ఒక అద్భుత అనుభూతిని కల్గించాయి. ఇంత మంచిగా ఖుర్ఆన్ పారయణం చేయునట్టి ముస్లిం మహిళను ఇంత వరకు నేను ఎక్కడ చూడలేదు. పారయణంను గూర్చి కూడ వారు పొగిడారు. మరల వారు ఇలా తెలిపారు. మా ప్రాంతానికి చెందిన చిన్న చిన్న గ్రామాలకు, పల్లెకు చెందిన ప్రజలు జల్సా సాలానాను చూడడానికి ఒకచోట ఏకమయ్యారు. ఇవన్నియు ఖిలాఫత్ మరియు అహ్మదియ్యత్ యొక్క శుభములు. పవిత్రుడైన అల్లాహ్ జమాఅత్‌కు ఇవన్నియు అనుగ్రహించాడు. ఈ విధముగా ప్రపంచంలో ఉన్నటు వంటి వివిధ దేశాలకు చెందిన జమాఅత్‌లు జల్సా సాలానాలో ముఖాముఖి ప్రత్యక్ష ప్రసారాలను చూడడం కూడ మహాద్భుతం. మాకు తెలియని ఏన్నో దేశాలను గూర్చి కూడ తెలిసింది. ఆయా దేశాలలో కూడ అహ్మదియ్యత్ వ్యాపించింది. అదే విధముగా అహ్మదియ్య సభ్యులు కలసి మెలసి ఏ విధముగా జల్సా పనులు చేపట్టుతున్నారో కూడ మేము చూశాము. యు.కే కుచెందిన ఒక జమాఅత్ సభ్యులు, బ్యాంక్ ఉద్యోగి అయినా కూడ వారు సెలువు తీసుకొని మరి జల్సా సాలానా పనులు స్వచ్ఛంధముగా చేస్తున్నారు. పైగా తమ స్వంత కారులోనే నిద్రిస్తున్నారు. ఈ అంశాలన్ని జమాఅత్ సభ్యులలో స్వచ్ఛత మరియు త్యాగస్ఫూర్తి ఉన్నాయనే విషయాలను తెలియజేస్తున్నాయి. హక్కులను గూర్చి కూడ నాకు ప్రసంగాల ద్వారా

తెలిసిపోయింది. వారు ఏ విధముగా తమ మనోభావాలను తెలియజేశారో చూడండి.

మారిషెస్ నుండి ఒక నూతన అహ్మదియ్య మిత్రులు సఫ్వాన్ నాయక్ గారు ప్రత్యక్ష ప్రసారాల ద్వారా జల్సాలో పాల్గొన్నారు. వారు ఇలా తెలిపారు: ఇది నా మొదటి అనుభవం. నిశ్చయముగా ఇలాంటి భాగస్వామ్యం నన్ను ఖిలాఫత్‌కు మరింత చేరువకు చేర్చినది. ఖలీఫా గారి ప్రతి పదం నా మనస్సుకు తగిలేది. జమాఅత్‌లో చేరాలనే నిర్ణయం పట్ల నేను చాలా ఆనందను వ్యక్తపర్చుతున్నాను. ఎం.టి.ఏ కార్యక్రమాల ద్వారా నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి అనేక విషయాలను తెలుసుకుంటున్నాను.

ఆస్ట్రియా నుండి అష్రఫ్ జియా గారు ఇలా తెలిపారు: ఈ సంవత్సరం ప్రారంభములో డోనా టేలా గారు బైఅత్ చేశారు. వారు ఇలా తెలిపారు. ఖలీఫా గారు బోధించిన అనేక విషయాలు మనోభావాలను ఉద్వేగపర్చాయి. ఖలీఫా గారి ప్రసంగాల మధ్యలో నా కన్నులో నుండి కన్నీరు కారాయి. ఇస్లాం నిజముగా జీవితాన్ని ప్రసాదించునట్టి, స్వచ్ఛమైన మార్గమును చూపునట్టి ధర్మమార్గము. నా జీవితము నెమ్మది నెమ్మదిగా మారిపోతున్నది. నాకు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును కల్పించినందుకు నేను అల్లాహ్ తాలాకు చాలా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. వీరు ఆస్ట్రియాకు చెందినవారు.

జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదియ్యత్‌ను స్వీకరించు ఘటనలు కూడ కోకొల్లోలుగా ఉన్నాయి. అయివరి కోస్ట్ నుండి ఒక అహ్మదియేతర మిత్రులు హసన్ గారు ఈ విధముగా తెలిపారు: మూడు రోజుల జల్సా కార్యక్రమాలను చూడునట్టి అవకాశం లభించినది. ఎంతో విశ్వాస భరితమైన ఘటన. మరల ఇలా తెలిపారు: అబద్ధానికి వయస్సు ఎక్కువగా ఉండదు. అది తనకు తానుగానే మరణిస్తుంది. కాని నిజం ఎల్లప్పుడు స్థిరముగా ఉంటుంది. ఈ ప్రామాణికము దృష్ట్యాయే అహ్మదియ్యత్ రోజురోజుకు అభివృద్ధి చెందడమే దాని సత్యనిదర్శనం. మరల ఇలా తెలిపారు: జల్సా సాలాన తరువాత మేము కొంత మంది మిత్రులము కలసి ఒక రెస్టారెంట్‌లో సంభాషించు కుంటున్నాము. ఒక అపరిచిత వ్యక్తి మా మాటలను విన్న తరువాత "నేడు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలకు అనుగుణముగా ఎవరైన నడుచుకుంటున్నచో అది కేవలం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వారే" అని అన్నారు. ఈ విషయం చెప్పిన తరువాత ఆ అపరిచిత వ్యక్తి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. కాని అతడు వెళుతూ వెళుతూ అహ్మదియ్యత్ కేవలం మాటలకే పరిమితం కాకుండా నిజమైన ఇస్లాం బోధనల ప్రకారం నడుచుకుటుంది అని బలపర్చి వెళ్ళాడు. ఆ తరువాత హసన్ గారు మన ముఅల్లిమ్ గారిని కలసి నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరాలను కుంటున్నాను, ఇక నేను ఎక్కువ కాలం వరకు ఈ సత్య జమాఅత్ నుండి దూరముగా ఉండలేనని తెలిపారు.

కాంగో(బ్రాజావేల్ ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: గంబూమా జమాఅత్ లో మూడు రోజులు వరుసగా టి.వి మరియు రేడియోలలో జల్సా సాలాన ప్రత్యక్ష కార్యక్రమాలన్నింటిని ప్రసారం చేయించడం జరిగింది. ఆ ప్రాంతంలో కేవలం ఒకే టీ.వి స్టేషన్ ఉన్నది. ఆ చానల్‌లో మన జల్సా కార్యక్రమాలు ప్రసారం చేయబడ్డాయి. ఒక అంచనా మేరకు సుమారు 4వేల మంది జల్సా కార్యక్రమాలను విన్నారు, చూశారు. గంబూమా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి 30 గ్రామాల సభ్యులు కూడ రేడియో ద్వారా జల్సా కార్యక్రమాలు విన్నారు. ఆయా ప్రాంతాలలో కరెంట్ సౌకర్యం లేనందున ప్రజలు రేడియో ద్వారా వింటున్నారు. మరల వారు ఇలా వ్రాసారు: ఆ తరువాత నా ప్రసంగాలన్నింటిని అక్కడి ప్రాంతీయ భాష అయినా లింగాల భాషలో అనువాదించారు. ఆ భాషలో కూడ ప్రసంగాలను విన్నారు. మరల ఇలా తెలిపారు: అల్ హందులిల్లాహ్ కార్యక్రమాలు చాలా విజయవంతమైనాయి. ఈ విషయాన్ని జమాఅత్ సభ్యులు మరియు జమాఅతేతర సభ్యులు ఇరువురు అంగీకరించారు. మూడు రోజులు ఎటుచూసిన జల్సా వాతవరణం నెలకొనియున్నది. జల్సాలో ఏర్పాట్లు చేసినట్లుగా భోజన ఏర్పాట్లు కూడ చేయడమైనది. జల్సా రోజులలో 12 మందికి బైఅత్ చేసి అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌లో చేరు భాగ్యము లభించినది.

గని బసావు ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు: అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అనేక మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత తమ తమ ప్రాంతాలలో తమ బంధువు మిత్రులకు జమాఅత్ సందేశాన్ని అందించారు. యు.కే జల్సాసాలానా సందర్భముగా వారందరిని జల్సా చూడడం కొరకు ఆహ్వానించగా, ఆ నూతన అహ్మదీయులు తమ అహ్మదీయేతర బంధువు మిత్రులతో కలసి జల్సా కార్యక్రమాలు చూడడానికి వచ్చారు. ప్రత్యేకించి జల్సాలో నా యొక్క మూడు నాలుగు ప్రసంగాలను వినిపించడం కోసం ఆహ్వానించారు. అందుకు ప్రజలు సుమారు 18 నుండి 30 కిలోమీటర్ల దూరంను సైకిల్ మరియు కాలినడక ప్రయాణం చేసి మిషన్ హౌజ్‌కు చేరుకున్నారు. వారిలో అనేకులు మొదటి రోజు నాటి నా ప్రసంగాన్ని వినడానికి మాత్రమే వచ్చారు. కాని నా మొదటి రోజు నాటి ప్రసంగాన్ని విన్న తరువాత వారి ఆలోచనలు మారిపోయాయి. కావున వారు మూడు రోజులు బస చేయుటకు నిర్ణయించుకున్నారు. మూడవ రోజు ముగింపు కార్యక్రమము విన్న తరువాత వారు ఇలా అన్నారు. మీ ఖలీఫా మా మనస్సులను జయించారు. వారు ప్రవేశపెట్టిన ఇస్లాంయే సరైన ఇస్లాం ధర్మము. ఆ సందర్భములో 127 మంది స్త్రీ పురుషులు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. సామూహికముగా కూడ వీరందరు బైఅత్ చేశారు.

కోంగో నుండి ముఅల్లిమ్ సిల్‌సిలా ఇబ్రాహీం సాహెబ్ ఇలా వ్రాసారు: ఒక క్రైస్తవ మిత్రుడు మోక్ నిగా చీబిగారిని జల్సా కార్యక్రమాలను వీక్షించుటకు ఆహ్వానించాము. అందుకు వారు తమ భార్యతో కలసి జల్సా కార్యక్రమాలను వీక్షించుటకు వచ్చారు. జల్సా కార్యక్రమాలను చూసిన తరువాత వారు తమ భార్యతో ఇలా అన్నారు. ఇలాంటి బోధనలు, మార్గదర్శకాలు మనకు మరెక్కడ లభించవు. మనం మన జీవితపు చాలా కాలంను అనవసరముగా క్రైస్తవ ధర్మములో ఉంటూ వృధా చేసుకున్నాము. మనం ఇక్కడ మూడు రోజులలో నేర్చుకున్న విషయాలను జీవితమంతయు క్రైస్తవ ధర్మంలో ఉన్నా మనకు తెలిసేవి కావు. మనం వీరిలో కలిసిపోవడంలోనే మన శ్రేయస్సు ఉన్నది. ఆ విధముగా భార్యభర్తలు బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో చేరినారు.

గని బసావు కు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా వ్రాసారు: గని బసావు కు చెందిన బాఫ్టా రిజన్‌కు చెందిన ఒక అహ్మదీయేతర మిత్రులు కంబా జావు గారు జల్సా సాలానా యు.కే యొక్క మూడు రోజుల కార్యక్రమాలను విన్నారు. వారు నా ప్రసంగాలు విన్నారు. ఆపై ఇలా అన్నారు. నేడు ఇస్లాంకు ఒక నాయకుడి అవసరం ఉన్నది. కాని ఆ నాయకుడు అహ్మదియ్య జమాఅత్‌లో ఖలీఫా రూపంలో ఉన్నారు. కావున వారి ద్వారనే ప్రపంచ ముస్లింలందరు ఏకం అయ్యే అవకాశం ఉన్నది. ఆ విధముగా వారు జల్సా ముగింపు కార్యక్రమము తరువాత వెంటనే బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు.

కాంగో బ్రెజిల్ నుండి ఒక క్రైస్తవ మిత్రుడు అంగూతాని గారు ఈ విధముగా వ్రాసారు: నేను గతంలో ఎన్నడు కూడ ఏ మతాన్ని గూర్చి పట్టించుకోలేదు. ఎందుకనగా క్రైస్తవులను చూసిన తరువాత మతాన్ని అవలంభించేవారు స్వచ్ఛతతో ఉండరని భావించుకున్నాము. నా సోదరుడు కూడ గతంలోనే అహ్మదియ్యత్‌ను స్వీకరించాడు. అతడే నన్ను ఈ జల్సాలో పాల్గొనాలని ఆహ్వానించాడు. నేను వారి ఆహ్వానాన్ని స్వీకరించి ఇక్కడి వచ్చాను. నేను జల్సా కార్యక్రమాలను చూస్తుండగా నాలో నెమ్మదిగా నెమ్మదిగా మార్పు రాసాగింది. మతం పట్ల ఆసక్తి పెరగడం మొదలైనది. ఖలీఫా గారి ప్రసంగాలను విన్న తరువాత మతమే సర్వం అనే నమ్మకం కల్గింది. స్వచ్ఛమైన మతము మనస్సులను ఆకర్షించే శక్తిని కల్గి ఉంటుందని తెలిసింది. నేను జీవితంలో మొదటి సారిగా ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వచ్ఛమైన ధర్మముగా స్వీకరిస్తున్నాను.

నైజీరియాకు చెందిన ఒక అహ్మదీయేతర మిత్రుడు జల్సా వినడం వలన వారికి అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యం కల్గింది. వారు ఇలా తెలిపారు. జల్సా కార్యక్రమాలను చూసిన తరువాత నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. నేను అన్వేషిస్తున్నా స్వచ్ఛమైన ధర్మము నాకు లభించినది. అందుకే నేను బైఅత్ చేయాలనుకుంటున్నాను అని తెలిపారు.

సెనిగాల్ నుండి ముజఫ్ఫర్ ఎక్బాల్ గారు ఈ విధముగా వ్రాసారు: అంబూర్ రీజన్‌లో జల్సా మూడు రోజులు నా ప్రసంగాలను నాలుగు రేడియో మరియు ఒక టీ.వి చానల్‌లో ప్రత్యక్ష ప్రసారాలు చేశారు. ఒక రేడియోలో వారి ప్రాంతీయ భాషలో ప్రసంగాలను అనువాదించి ప్రసారం చేయడం వలన ఆ ప్రసంగాలను విని అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఆ ప్రసంగాలు విద్యావంతులు, మేధావులను చాలా ప్రభావితం చేశాయి. వారు ఇలా తెలిపారు: నేను జమాఅత్‌ను గూర్చి చాలా విషయాలను విన్నాను. కాని నేడు ఇమాం జమాఅత్ ప్రసంగాలను విన్న తరువాత వాస్తవములు తెలిసి వచ్చాయి. కావున నేను అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నాను అని ప్రకటించి ఆ రోజు వారు తమ కుటుంబ సభ్యులతో కలసి బైఅత్ చేశారు.

కెమ్రాన్‌కు చెందిన మరవా ప్రాంతపు ప్రాంతీయ ఇమాం జల్సాను గూర్చి ఇలా అన్నారు. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారి ప్రసంగాలే జల్సాకు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. జమాఅత్ యొక్క ఖలీఫా గారు ప్రతి విషయాన్ని ఖుర్ఆన్ మరియు అహదీస్‌లను ఆధారం చేసుకొని మాట్లాడుచున్నారు. ఈ విషయం నా

మనస్సును ప్రభావితం చేసింది. నిశ్చయముగా ఈ జమాఅత్ మరియు ఖలీఫా దేవుని వైపు నుండే అని అర్థమవుతుంది. నా మనస్సు సంతృప్తి చెందినది. కావున వారు తమ మిత్రులతో కలసి బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. అల్లాహ్ తాలా దయ వలన ఉలమాలలో కూడ కొందరు న్యాయబద్ధతతో పరిశీలించి చూసేవారు ఉన్నారు. వారు సత్యాన్ని చూసి వెంటనే స్వీకరిస్తారు.

మాలిలో అహ్మదీయేతర సభ్యులు కూడ జల్సాలో పాల్గొన్నారు. జల్సా ప్రారంభం కావడానికి ముందే జల్సాను గూర్చి కొన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేసి జల్సా ప్రాధాన్యతను తెల్పడం కోసం ప్రతి రోజు ప్రకటనల రూపంలో ప్రసారాలు చేసేవారు. వారు ఇలా తెలిపారు. మాలో ప్రతి ఒక్కరికి జల్సా వినడానికి మిషన్‌హౌజ్‌కు ఆహ్వానించారు. కావున జల్సా సమయంలో అహ్మదీయులతో పాటు అహ్మదీయేతరులు కూడ జల్సాను చూడడానికి వచ్చారు. జల్సా చివరి రోజు నలుగురు వ్యక్తులు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు. వీరు చదువుకున్నవారు. వారు ఇలా తెలిపారు. మేము చాలా రోజులుగా కాయి నగరంలో రేడియో ద్వారా అహ్మదియ్యత్‌ను గూర్చి వింటున్నాము. కావున మాలో అహ్మదియ్యత్ పట్ల ఆసక్తి పెరిగింది. రేడియోలో మేము జల్సాను గూర్చి వినగానే మాలో అన్వేషించాలనే కోరిక బలపడింది. జల్సాను తప్పకుండా వినాలనే కోరిక కల్గింది. జల్సా చూసిన తరువాత మరల వారు ఇలా తెలిపారు: ఇస్లాం యొక్క ప్రగతి, విజయం అహ్మదియ్యత్ ద్వారానే అనుసంధానించబడింది. అహ్మదియ్యత్ ప్రపంచం ముందు ప్రవేశ పెట్టుచున్న ఇస్లాంయే నిజమైన స్వచ్ఛమైన ఇస్లాం. అన్నిటికన్న ముఖ్యమైన విషయమేమనగా ముసల్మానులకు మార్గదర్శకం చేయుటకు ఒక ఖలీఫా కావాలి. కాని నేటి కాలంలో ఖిలాఫత్ అహ్మదియ్యత్‌లో అహ్మదియ్య ఖిలాఫత్ పేరుతో కొనసాగుతుంది. మరల వారు ఇలా తెలిపారు. నేటి నుండి మేము పటిష్టమైన అహ్మదీయులము. ప్రతి నెల ఒక అహ్మదీ చెల్లించు చందాలను గూర్చి మాకు తెల్పినచో మేము కూడ ప్రతి నెల ధార్మిక సేవ కొరకు చందాగా చెల్లిస్తాము.

మాలి అమీర్ గారు ఈ విధముగా వ్రాసారు: కాయి రిజన్‌కు చెందిన మిషన్ హౌజ్‌లో జల్సా సాలానా కార్యక్రమాలను చూడడానికి కొందరు అహ్మదీయేతరులు వచ్చారు. జల్సా మూడవ రోజు గత సంవత్సరపు బైఅత్ చేసిన వారి బైఅత్‌ల విశ్వాస భరిత దృశ్యాలను డాక్యుమెంటరి రూపంలో చూపించినప్పుడు ఆ విద్యావంతులు బైఅత్ నిబంధనలు ఏమిటి? అని అడిగారు. విరామ సమయంలో సభికులందరికి ముఅల్లిమ్ గారు బైఅత్ నిబంధనలను వాటి అనువాదంతో పాటు అక్కడి ప్రాంతీయ భాషలో చదివి వినిపించారు. అందుకు ఆ అహ్మదీయేతరులు ఇవి ఇస్లాం యొక్క సారంశము కదా! అని అన్నారు. వాటిలో సామాజిక జీవితాన్ని కొనసాగించుటకు చాలా ఆదర్శవంతమైన మార్గదర్శకాలు ఉన్నాయి. వీటికి అనుగుణముగా జీవించడం ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని కూడ తెలిపారు. ఆ తరువాత జల్సా ముగిసిన వెంటనే వారందరు బైఅత్ చేశారు.

ఘానా నుండి ప్రత్యక్ష స్ట్రీమింగ్ ద్వారా ప్రజలు సభలో పాల్గొన్నారు. బుస్తానె అహ్మద్ అక్రమ్ సస్యశ్యామల ఆవరణలో సభకు ఏర్పాట్లు చేయబడెను. ఇట్లన్నారు. ఆ వాతారణము చాలా విశాలంగా, చాలా ఆసక్తికరంగా ఉన్నది. రెండు చోట్ల పెద్ద పెద్ద వీడియో స్క్రీన్లపై స్త్రీ, పురుషులు ప్రత్యక్షంగా సభను వీక్షించుతున్నారు. మూడు రోజులలో 25 వందల కంటే ఎక్కువ స్త్రీ, పురుషులు సభలో పాల్గొన్నారు. ఖుమాసి అహ్మదియ్యహ్ మస్జిద్‌లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయబడెను. అక్కడ రెండు వేల కంటే ఎక్కువ మంది పాల్గొన్నారు. అప్రోవెస్ట్‌వాలో 12 మస్జిదులలో వార్షిక సామూహిక సభ ప్రసారాలను వినడానికి ఏర్పాట్లు చేయబడెను. మిగతా రీజన్ల అన్నింటిలో 14 ప్రాంతాలలో ఇలాగే ఏర్పాట్లు చేయబడెను. ఇంకా షెహెరవాలో 12 చోట్ల చేయబడెను. మిగతా రీజన్‌లో మొత్తం 14 చోట్ల ఏర్పాట్లు చేయబడెను. ఇలా ఈ విధంగా రెండు వేల మంది కంటే ఎక్కువ ప్రజలు సామూహికంగా విన్నారు. ఇతర చానళ్ల ద్వారా కూడ ఎమ్.టి.ఏ.వీక్షించారు. ఎమ్.టి.ఏ. ఆఫ్రీకా, ఎమ్.టి.ఏ. ఘానాతో పాటు సభ కార్యక్రమాలు ఘానాలోని ఇతర మూడు చానళ్ల ద్వారా కూడ వీక్షించారు.

యెమెన్ నుండి అక్రమ్ గారిట్లు వ్రాశారు. నేడు వర్తమాన ఖలీఫా ఈ సభ ద్వారా, ప్రసంగాలచే మన హృదయములకు, ఆత్మకు నూతన స్ఫూర్తి కల్పించారు. మా కన్నుల నుండి కన్నీరు ఆవిరైపోయెను. అవి ఇప్పుడు తిరిగి వచ్చినవి. హృదయములు కఠినమైన తర్వాత మెత్తబడినవి. వర్తమాన ఖలీఫా మహిళలకు చేసిన ఉపన్యాసమును సమాజములో అందరు విన్నచో, దానిని సరిగ్గా పాటించినచో సమాజము మొత్తం వంద శాతం సంస్కరించబడుతుంది. ఇలాగే చివరి ముగింపు ఉపన్యాసము జల్సా ఏర్పాట్లన్నిటిని ఆకాశానికి చేర్చెను. ఈ నిర్వహణలన్నిటికి ప్రపంచములో మరెక్కడా ఉదాహరణ కనిపించదు. ఇది ఈ జమాఅత్‌ను స్థాపించిన అల్లాహ్ అనుగ్రహమే.

యెమెన్ నుండి ఆమిర్ అలీ గారిట్లు తెలిపిరి. జల్సా మూడు రోజులు మా కొరకు పండుగగానే వుండెను. ఇందులో మేము అల్లాహ్ తఆలా అనుగ్రహములను అవతరించడాన్ని చూశాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అతని వాగ్దానములు పూర్తి అగుతుండగా చూశాము. జల్సా వలన అహ్మదియ్యహ్ ఖిలాఫత్ పట్ల రోజు రోజుకు మా విశ్వాసము పెరుగుతూ పోయినది. ఎందుకనగా అల్లాహ్ తఆలా సహాయము అహ్మదియ్యహ్ ఖిలాఫత్‌కు తోడుగా వున్నట్లు మేము చూశాము. ఖిలాఫత్‌ను వీడినచో అంధకారము తప్ప మరేమి లేదు. ఏది ఏమైనప్పటికి మేము జల్సాలో భౌతికంగా పాల్గొనకపోయినా మా హృదయములు మాత్రం మీతోనే వున్నాయి. మేము అక్కడ వున్నట్లే జల్సా ఆధ్యాత్మిక వాతావరణమును భావిస్తుంటిమి. ఇంకా ఇట్లనిరి. మిమ్ములను చూసి, మీ ఉపదేశములను విన్న మనోభవాలను మేము మాటల్లో చెప్పుకోలేము. మనసు లోతుగా ప్రభావితమగుతుండెను. ప్రసంగములను సద్వినియోగం చేసుకున్నాము. నాకు నా అనేక బాధ్యతల గురించి నాకు శ్రద్ధ కలిగినది. నేను నిర్లక్ష్యము వహిస్తున్న అనేక తప్పుల గురించి నాకు అవగతమైనది. వివిధ దేశములలో అహ్మదీయులు గుమిగూడి జల్సలో పాల్గొను దృశ్యము నా హృదయములో చాలా బాధ కలిగినది. యెమెన్‌లో కూడ అందరు గుమిగూడి జల్స వినే విధంగా ఒక స్థలము అనుగ్రహించాలని నేను దుఆ చేశాను.

ఉర్దన్ నుండి హామిద్ గారిట్లు తెలిపిరి. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీలకు సాక్ష్యముగా నిలుస్తు జల్సలో పాల్గొంటున్నారు. ఈ సంవత్సరం జల్సకు ఒక ప్రత్యేకత గలదు. ఎందుకనగా ఈ సంవత్సరం ఇంటర్నెట్, ఎమ్.టి.ఏ. ద్వారా ప్రపంచములోని అహ్మదీయులు అధికంగా పాల్గొన్నారు. అల్లాహ్ తఆలా అన్ని రకాల పరిస్థితిలో జమాఅత్‌కు సహకరించాడు. ఎందుకనగా ఇది నిజమైన జమాఅత్. ఈ సంవత్సరం జల్సలో వర్తమాన ఖలీఫా పాల్గొనుటను నేను దివ్య స్వప్నముగా లేదా ప్రపంచములో స్వర్గముతో పోల్చుతున్నాను. దీని ఫలితములను మేము మూడు రోజులలో చూశాము. సత్యమైన ఇస్లాం ప్రచారము కొరకు ఆధ్యాత్మిక వాతావరణములో ఒక ఆకాశ గుడారము వేసినట్లు అనిపిస్తుండెను.

సిరియా నుండి ముహమ్మద్ బదర్ గారిట్లు వ్రాశారు. జల్సలో అహ్మదీ ముస్లిములు కులమతాలకతీతంగా, ఆచారాలకు భిన్నంగా వర్తమాన ఖలీఫా నాయకత్వములో జమాఅత్ పతాకము నీడన ఏకమైనారు. ఇంకా ఇట్లనిరి. ఇందుకు ఈ సూక్తి భావము సరితూగుతుంది. నువ్వు ప్రపంచములోని నిధులన్నిటిని వినియోగించినను వారి హృదయములను ఏకము చేయలేవు. అల్లాహ్‌యే వారి హృదయములను ఏకము చేసెను. ఇది పవిత్ర సూక్తి. మనపై అల్లాహ్ గొప్ప వరములు గలవు. ఇంకా ఇట్లనిరి. జల్స శ్రోతల ముఖముల నుండి ఆప్యాయత భావములు తొణికసలాడుతుండెను. జల్సలో ప్రశాంతత, రక్షణ కూడ చాలా విస్ఫుటంగా కనిపిస్తుండెను. అహ్మదీయులమైన మనందరము ఒక ఆధ్యాత్మిక నాయకుని నాయకత్వములో ఎడారి మధ్యలో సంపూర్ణ ప్రశాంతత, పరిపూర్ణ రక్షణ వున్నటువంటి ఒక ఆధ్యాత్మిక ఖర్జూర తోటలో వున్నట్లు అనిపిస్తుండెను. ఇంకా నాలో చాలా లోపాలు వున్నాయి, నేను నాలో పుణ్య మార్పులు చేసుకొనుటకు ప్రయత్నించాలనే ఆలోచన చాలా గట్టిగా కలిగినది. నిష్టాపరత గొప్ప ప్రమాణములను పొందవలెను. ధార్మికతను ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇవ్వవలెను. సంసార జీవితమును ఇంకా మెరుగుపరచు కోవలెను. స్త్రీలతో ఇంకా ప్రేమపూర్వకంగా, మృదువుగా వ్యవహరించవలెను.

లిబ్నాన్ దేశస్తులైన జర్మనీ నుండి అబ్దుర్రహ్మాన్ గారిట్లు తెలిపిరి. నేను బర్లిన్ మస్జిద్‌లో జమాఅత్ సభ్యులతో కలిసి మూడు రోజులు జల్స కార్యక్రమాలను విన్నాను. జల్స ఆధ్యాత్మిక వాతావరణమును భావించాను. జల్సతో మేము చాలా లబ్ధి పొందాము. మేము కోల్పోయిన ఆధ్యాత్మికను మేము మరల పొందుతున్నాము.

పాలస్తీనా వెస్ట్ బంక్ నుండి ఉమర్ గారిట్లు తెలిపిరి. ఈ జల్స రోజు నిర్వహించబడినచో మేము సందేశహరులు, దైవ మిత్రుల వలె మారిపోయేవారము. ఒక విభిన్న భావముండెను. సోదరులందరితో కలిసి జల్స విన్నాను. ఒక ప్రేమపూర్వక సోదరభావ వాతావరణముండెను.

రిజ్వాన్ షాహిద్ గారు ఆయురికోస్ట్ నుండి ఇట్లు వ్రాశారు. ఈ విషయము మా నగరపు జమాఅత్ సదర్ ఆంద్రే గారు తెలిపిరి. ప్రపంచవ్యాప్త అహ్మదీయులందరు అహ్మదియ్య ఖిలాఫత్ పతాకము నీడన ఏకమైనారు. ఖిలాఫత్ విధేయతలో నియగ్నమై యున్నారు. ఒక చోట పగలు కాగా మరొక చోట అర్థ రాత్రి అవుతుంది. వర్తమాన

ఖలీఫా ప్రసంగము వినుటకు అందరు శ్రద్ధగా వున్నారు. తద్వారా తమ విశ్వాసాల తాజాదనము కొరకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

ఖర్గిస్తాన్ జాతీయ అధ్యక్షులు ఇల్యాస్ ఖర్బాతోఫ్ గారిట్లు తెలిపిరి. జల్సాలో చేయబడిన ప్రసంగముల వలన నేను నా భావాలను అదుపులో పెట్టుకోలేక పోయాను. తద్వారా నా కండ్ల నుండి కన్నీరు ప్రవహించెను. నేను జల్సా సాలానాను యూట్యూబ్ మాధ్యమముతో చూశాను. నేను యూట్యూబ్‌లో ఒకరు మరొకరికి జల్సా శుభాకాంక్షల కానుకలు పంపుతున్న, ఒకరు మరొకరికి దీవెనల సందేశములు పంపుతున్న నా సోదరులు, సోదరీమణుల అభిప్రాయాలను చూసినప్పుడు నాకు అంతులేని ఆనందము కలిగినది. నా ఈ సోదరులు, సోదరీమణులందరు వివిధ జాతులకు చెందినవారు. ఉదా॥ రష్యన్, యుక్రేని, ఆర్మీనియా, తాతారీ, ఖజాఖీ, ఖర్ఘజీ మొదలగు వారు. ఈ దృశ్యము చాలా ఆత్మీయమైనదిగా వుండెను.

నైజేరియా అహ్మదీ మిత్రులు సులేమాన్ గారిట్లు తెలిపిరి. వర్తమాన ఖలీఫా ప్రసంగమును నేరుగా నేను నా మాతృభాష అయిన హౌవుసాలో వినుట నా కొరకు ఒక సత్కారమైన విషయము. ఎమ్.టి.ఏ.5 మీద హౌవుసా భాషలో వర్తమాన ఖలీఫా ప్రసంగము వినుటను మా జల్సాకు ఒక వైభవము అందించెను. దీని ఆనందమును ఒక హౌవుసా మాత్రమే భావించగలడు. ఈ సారి మొదటి సారి హౌవుసా భాషలో అనువాదము చేయబడెను.

ఇండోనేషియా జమాఅత్‌లోని ఒక మిత్రులు స్వేతూనూ గారిట్లు తెలిపిరి. జల్సాను వీక్షించుట, వర్తమాన ఖలీఫా ప్రసంగములను విన్న తర్వాత మా వంశములో ఖిలాఫత్ పట్ల ప్రేమ క్రొత్త స్ఫూర్తి ఏర్పడినది. ప్రపంచములో ఎక్కడా కనిపించని సోదరభావవు ఉదాహరణను చూశాము. ఖిలాఫత్ నిశ్చయముగా కులమతాలకతీతంగా మానవులలో ప్రేమ, శాంతిని స్థాపించుటకు కారణమవుతుంది.

ఆస్ట్రేలియా నుండి ఆతిఫ్ జాహిద్ గారిట్లు వ్రాసిరి. ప్రత్యక్ష ప్రసారాలు రాత్రి 12 గం॥ల 55 నిమిషములకు ప్రారంభమైనవి. ఆ తర్వాత ప్రారంభోత్సవ ఉపన్యాసము మొదలైనది. అయినను ప్రజలు అక్కడికి చేరుకొని చాలా ప్రశాంతంగా జల్సా కార్యక్రమాలను సామూహికంగా విన్నారు. ఒకరు తమ చిన్న కుమారుణ్ణి తీసుకొని వచ్చిరి. ఖుత్బా 10:30 గం॥లకు ముగిసిన తర్వాత నువ్వు ఇంటికి వెళ్లిపో అని తమ కుమారునికి చెప్పిరి. లేదు నేను ఇక్కడే కూర్చొని వింటానని అతడనెను. కావున రాత్రికి అక్కడే కూర్చొనెను. జల్సా ముగింపు ప్రసంగము ఆదివారము రాత్రి పొద్దుపోయాక ప్రారంభమగుతుండెను. మరుసటి రోజు పని దినము అయినందున ప్రజలు మస్జిద్‌కు రారని నేను ఇబ్బంది పడుతుంటిని. కాని అల్లాహ్ తఆలా కృపానుసారము జమాఅత్ సభ్యులు అధిక సంఖ్యలో ముగింపు ప్రసంగము వినుటకు వచ్చిరి. వాస్తవానికి ఈ సంఖ్య ప్రారంభోత్సవ కార్యక్రమముకంటే ఎక్కువ వుండెను.

బ్రాజీల్ నుండి ఇబ్రాహీమ్ గారిట్లు వ్రాసిరి. వీరు గనీబసావుకు చెందినవారు. విద్యాభ్యాసం కొరకు బ్రాజీల్ వచ్చారు. నేను ప్రత్యేకంగా గమనించిన విషయమును నేను ప్రస్తావించదలచితిని. అదే ఖిలాఫత్ వ్యవస్థ. దీని ఆధ్వర్యములో వివిధ దేశ ప్రజలు ఎలా ఒకరు మరొకరితో కలిసి సామూహికంగా జల్సా ఉపన్యాసములు, కార్యక్రమాలను వింటున్నారు, చూస్తున్నారు. అహ్మదియ్యా జమాఅత్ మాత్రమే ఇస్లాంకు నిజమైన ప్రతినిధి అని ఈ విషయము నిరూపిస్తుంది. ఇమామ్ మహ్దీ రానిచో మనలో ఈ ఐక్యత ఏర్పడేది కాదు. ఈ జల్సా ద్వారా నా విద్య చాలా పెరిగినదని నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ జమాఅత్ సభ్యునిగా అయినందుకు నేను దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

ఖిర్గిస్తాన్ నుండి అతాఖానూవాదీ గారిట్లు వ్రాసిరి. వీరు మహిళ కావచ్చును. ఇట్లనిరి. ఉపన్యాసకుల ప్రసంగములను చాలా వినమ్రతతో విన్నాను, చూశాను. ఎంతో ఆసక్తికరంగా వుండెను. వర్తమాన ఖలీఫా ప్రసంగములను వినగానే దాసుడు ఇస్లాం పునర్వైభవ లోకములో మునిగిపోతాడు. మనమందరము ఒక కుటుంబము రూపములో కలిసి మెలిసి వర్తమాన ఖలీఫా ప్రసంగములను వింటున్నాము. ప్రత్యేకంగా వర్తమాన ఖలీఫా ఉపన్యాసము మహిళలతో జరిగినప్పుడు స్త్రీల హక్కులను ప్రస్తావించారు. ఉపన్యాసము విన్న తర్వాత అల్లాహ్ తఆలా ఏ విధంగా స్త్రీలమైన మన హక్కులను రక్షించినాడో అని మనము మరింత ఎక్కువగా అల్లాహ్ తఆలా ఆస్థానములో సాష్టాంగములు చేయవలెను. ప్రసంగములు చాలా ఉద్వేగభరితమైనవిగా వుండెనని అనిరి.

గోయిటెమాలా నుండి బాయిరన్ గారిట్లు తెలిపిరి. నా కొరకు జల్సా రోజు చాలా ప్రత్యేకమైన రోజు. ఇది మహిమ కంటే తక్కువ కాదు. ఎందుకనగా కొంత కాలము క్రితం గోయిటెమాలా జమాఅత్ చాలా మంది సభ్యులు కరోనా వైరస్ వలన అనారోగ్యానికి గురైరి. కొందరి పరిస్థితి చాలా దయనీయ స్థితి వరకు వెళ్లినది. కాని నేడు గోయిటెమాలా సభ్యులందరు ఇక్కడ కూర్చొని జల్సా వింటున్నారు. ఏ ఒక్క సభ్యుడు కూడ అనారోగ్యముతో లేడు. నేను క్రైస్తవునిగా వున్నప్పుడు మహిమల గురించి విచిత్రమైన భావముండెను. అహ్మదియ్యాహ్ జమాఅత్‌లో చేరిన తర్వాత నాకు మహిమల వాస్తవికత తెలిసినది. మానవుడు తమలో పవిత్ర మార్పు కల్పించుకొనుటయే నిజమైన మహిమ. ఒక సంవత్సరం క్రితం నేను ఒక్కణ్ణే మస్జిద్‌నకు వచ్చేవాడిని. నా కుటుంబ సభ్యులు మస్జిద్‌కు రావడం ఇస్లాంను స్వీకరించడం అసాధ్యముగా కనిపించేది. నేడు నేను నా భార్య, పిల్లలు, తాత, ఒక సోదరుడు, బావ గారు, వారి కుటుంబ సభ్యులతో కలిసి వస్తున్నాను. కూర్చొని జల్సా చూస్తున్నాను. దీనిని నిశ్చయముగా నేను ఒక మహిమగా భావిస్తున్నాను. వీరు చాలా వినమ్రులు, సాదాతనము గల అహ్మదీయులు. కొద్ది ఆదాయము పొందుతున్నారు. కాని ప్రచారము గురించి చాలా గొప్ప ఆసక్తి, ఉత్సాహము కలిగి వున్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రచారము చేస్తారు. తమ స్వంత ఖర్చులతో వివిధ ప్రజలను మస్జిద్‌కు తీసుకొని వచ్చి, చూపిస్తారు.

గోయిటెమాలా నుండియే రామీర్‌మార్టీనస్ ఇట్లనిరి. నా కొరకు నేటి రోజు చాలా ప్రత్యేకమైనది. ఎమ్.టి.ఏ.ఇంగ్లాండ్ ద్వారా జల్సా, ఇతర చోట వీడియో దృశ్యములను చూసి ఈ వ్యవస్థ అంతర్జాతీయ దైవ వ్యవస్థ అని నాకు నమ్మకమైనది. వర్తమాన ఖలీఫా నిశ్చయముగా దేవుని తరపున నియమితులైనారు. ముస్లిములని రూపు రేఖలను సమాజములో ఎలా ప్రవేశపెట్టాలో వారే మాకు తెలుపుతారు. నేను చాలా సంతోషంగా వున్నాను. భవిష్యత్తులో నేను వర్తమాన ఖలీఫా ప్రసంగమును నేను తప్పకుండా వుంటాను. వీరు 35 సం॥ల వరకు బైబిల్ బోధించారు. వివిధ క్రైస్తవ వర్గములలో సభ్యులుగా వుండిరి. సదా విభేదము వలన ఒకటి తర్వాత మరొక వర్గమును మార్చుతూ పోయారు. స్వయంగా పరిశోధించి ఇస్లాం, అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. మస్జిద్ నుండి 20 కిలో మీటర్ల దూరాన నివాసముంటారు. వీరు అహ్మదియ్యత్‌ను స్వీకరించినప్పటి నుండి కేవలం ఒక్కసారి మాత్రమే వాహనము చెడిపోయినందున జుమాకు చేరలేక పోయారు. క్రమం తప్పకుండా జుమా నమాజులకు చేరుకుంటారు. జుమా నమాజ్‌కు రావడమే కాక తమ ఇంట్లో ఐదు పూటల నమాజులకు తగిన ఏర్పాట్లు చేసుకుంటారు.

గోయిటె మాలా నుండి అవ్వలీన్ మెన్జీలస్ ఇట్లనిరి. జల్సా ఇంగ్లాండ్‌లో నేరుగా పాల్గొని అహ్మదియ్యాహ్ జమాఅత్ వ్యవస్థ తెలిసినది. అందరు ఒక హారములో ఒదిగినారు. అల్లాహ్ తఆలా మమ్ములను ఈ వ్యవస్థలో భాగము చేసినందుకు అతనికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రపంచములోని చాలా మంది వర్తమాన ఖలీఫా మాటలను వినలేక పోతున్నందుకు చాలా విచారము కలుగుతుంది. ఇదే కారణము వలన సమస్యలు ఎదురగుచున్నవి. యుద్ధ పరిస్థితి ఏర్పడినది. అహ్మదియ్యత్‌లో చేరిన తర్వాత దుఆ ద్వారానే అన్ని లభించునని తెలిసినది. దుఆ ద్వారా అనేక మా సమస్యలు పరిష్కారమైనవి. వర్తమాన ఖలీఫా దుఆ వలన విచ్ఛిన్నమవుతున్న నా కుటుంబము నిలిచినది. వర్తమాన ఖలీఫాకు కృతజ్ఞతలు తెలుపుటకు నాకు పదాలు రావడం లేదు. ఇంకా ఇట్లు తెలిపిరి. మొదటి సారి పాల్గొన్నందున ఇది నా కొరకు సఫలముల, విజయముల సంవత్సరమని నేను చెప్పగలను. మేము సంపూర్ణులము కాకున్నను మా ఆధ్యాత్మిక క్రొత్త ప్రయాణము మొదలైనది. నేను భవిష్యత్తులో కూడ ప్రతి సంవత్సరము జల్సాలో పాల్గొంటాను.

నైజేరియా నుండి ఒక అహ్మదీ స్నేహితులు ఈసా బాబా గారిట్లు తెలిపిరి. నేను ఖుత్బాలో ఆతిథ్యము గురించి ఇమామ్ మహ్దీ ఎలా తమ సుఖమును వదులుకొని

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ఇతరులకు సుఖము కల్పించేవారో విన్నాను. అతిథుల విశ్రాంతి కొరకు తమ మంచం ఇచ్చినట్లు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సామెతను వర్తమాన ఖలీఫా ఇచ్చారు. వారు రాత్రంతా ఇబ్బందితో గడిపిరి. ఏ విధంగా సోదరభావమును నెలకొల్పినారో దీనికి అనుగుణంగా నేను జల్సను చూశాను. తమకు ఇబ్బంది కలిగినను బురదలో చిక్కుకున్న కార్లను ఖుద్దామ్ ఎలా తీస్తున్నారో చూశాను. ఈ లేమితనము వల్లనే నేడు బహుశా ముస్లిములు ప్రపంచములో అవమానానికి గురవుతున్నారు. దీనికి పరిష్కారము మనకు మసీహ్ ఖలీఫా చూపారు.

సమద్ ఘోరి గారు అల్బానియా నుండి ఇట్లు వ్రాసిరి. ఒక మిత్రులు డాక్టర్ బయ్యార్ గారిట్లు తెలిపిరి. వర్తమాన ఖలీఫా ప్రసంగములతో పాటు జల్స సాలనా ఇంగ్లాండ్‌తో పాటు ఇతర కార్యక్రమాలను కూడ చూశాను. నేటి ఈ కాలములో జల్స సాలాసా ప్రజల సన్మార్గము కొరకు చాలా ముఖ్యము. వర్తమాన ఖలీఫా ప్రసంగములు చాలా సాదా పదములలో వున్నను ప్రస్తుత కాలము గురించి ఒక గొప్ప సందేశముతో కూడినవిగా వున్నాయి. ప్రస్తుతం సద్గుణములను పూర్తిగా విస్మరించిన యుగంలో లేదా విస్మరించబడుతున్న యుగంలో మానవత్వానికి దాని హక్కులు ఇప్పిస్తాము, ప్రపంచమును రక్షిస్తామని చెప్పే ప్రజలు నేటికి 15 వందల సం॥ల క్రితం హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వీటిని స్థాపించారనే విషయమును మరచిపోతున్నారు. వాటిని నేడు అహ్మదియ్యహ్ జమాఅత్ కాపాడుతుంది. ఈ సారి జల్స సాలానాలో చూసిన దృశ్యములు అహ్మదియ్యహ్ జమాఅత్ ద్వారా ఆఫ్రికా ఖండంలో చేయబడుతున్న మానవ సేవ దృశ్యములు నన్ను చాలా ప్రభావితం చేసినవి. ఆయా పిల్లల కండ్లు ప్రకాశిస్తు ప్రపంచములోని పెద్ద పెద్ద నాయకులు మాట్లాడుతారు కాని చేసి చూపించరనే వాస్తవమును తెలుపుచున్నవి. వారి కండ్లు జీవించాలని కోరుతున్నాయి. నీరు వారికి జీవితాధారమయ్యేను. వాటిని వారెంతో సంతోషముతో త్రాగుతున్నారు.

జల్స సాలానా సందర్భమున శుభాకంక్షలు తెలుపు సందేశములు ఇంగ్లాండ్‌తో పాటు ఇంకా 9 దేశముల నుండి 109 శుభాకాంక్షల సందేశములు అందినవి. వీటిలో వీడియో సందేశములు, ఆడియో సందేశములు, లిఖిత పూర్వక సందేశములు కూడ వున్నాయి. ఇంగ్లాండ్‌తో పాటు ఏ ఏ దేశముల నుండి సందేశములు వచ్చినాయనగా యు.ఎస్, సీరాలియోన్, గేంబియా, సెనిగాల్, కెన్యా, హాలేండ్, జర్మని వున్నాయ. ఇంకా ప్రధాన మంత్రి యు.కె., ప్రధాన మంత్రి కెనడా, లేబర్ పార్టీ నాయకులు, యు.కె. లబ్‌డ్యామ్ నాయకులు ఇలా చాలా మంది రాజకీయ నాయకులున్నారు. ఇంకా ఎనిమిది మంత్రులు, పదకొండు సహాయ మంత్రులు, నలుగురు మాజీ కార్యదర్శులు స్టేట్ లండన్, పోలీస్ కమీషనర్, ఆరుగురు జాతీయ ధార్మిక నాయకులు, పదమూడు మంది మేయర్ల సందేశములు అందినవి. ఇంకా వివిధ శ్రేణులకు చెందిన వివిధ వ్యక్తుల సందేశములు వున్నాయి.

ఎమ్.టి.ఏ. అఫ్రీకా నివేదిక ప్రకారము గత సంవత్సరముల మాదిరిగా జల్స సాలానా ఇంగ్లాండ్ ప్రసారాలను విన్నారు. చూశారు. వారి అభిప్రాయాలను కూడ విన్నాము. అల్లాహ్ తఆలా కృపానుసారము ఎమ్.టి.ఏ. అఫ్రీకాతో పాటు జల్స సాలానా ప్రసారాలను కొందరము స్థానిక టీ.వి.చానళ్ల ద్వారా వీక్షించాము. ఈ సంవత్సరం గేంబియా, సీరాలియోన్, లైబేరియా, ఘానా, యుగాండా, మాలీ, రువాండా, బ్రోండీ, సెనిగాల్, బుర్కీనాఫాసులో 14 వివిధ స్టేషన్ల ద్వారా నా ప్రసంగములను విన్నారు, నేరుగా ప్రసారము చేయబడ్డాయి. ఒక అంచనా ప్రకారము 55 మిలియన్ల కంటే ఎక్కువ మందికి ఇస్లాం సందేశము అందినది. కరోనా వలన ఆఫ్రీకా బయటి దేశాల అతిథులు పాల్గొనలేక పోయారు. పల్గొనుటకు మాకు అవకాశము ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తుండిరి.

హౌసా భాషలో మొదటి సారి అనువాదము చేయబడెను. ఈ భాషను ఆఫ్రీకాలో 50 మిలియన్ల కంటే ఎక్కువ మంది మాట్లాడుతారు. ఆఫ్రీకాలోని 16 వివిధ టి.వి.చానళ్ల ద్వారా జల్స సాలానా యు.కె. కార్యక్రమాలు ప్రసారమైనవి. ఈ చానళ్లను వీక్షించేవారి సంఖ్య 60 మిలియన్ల కంటే ఎక్కువ వున్నది. యుగాండా నుండి ప్రచారకులు జకీ గారిట్లు వ్రాసిరి. వివిధ సోషల్ మీడియా ద్వారా జమాఅత్‌నకు వ్యతిరేకంగా జల్స కంటే ముందు వ్యతిరేకులు దుష్ప్రచారము మొదలు పెట్టిరి. వీరి ఖుర్‌ఆన్ వేరే వున్నందున జల్సను వినకూడదని వారు ప్రచారం చేశారు. వీరి ఖుర్‌ఆన్ వేరే వున్నందున జల్సను వినకూడదని వారు ప్రచారం చేస్తు కరపత్రములు పంచారు. ఈ ప్రచారము వలన యుగాండాలో పెద్ద సంఖ్యలో ప్రజలకు జల్స గురించి దృష్టి కలిగినది. ప్రతికూల ప్రభావము పడినది. జమాఅత్‌నకు విరుద్ధంగా ఈ దుష్ప్రచారము వలన మాకు జమాఅత్ గురించి ఆసక్తి పెరిగినదని చాలా మంది అహ్మదియేతరులు చెప్పారు. కావున జల్స విన్న తర్వాత మా మనసులు మారినవి. అహ్మదీయుల ఖుర్‌ఆన్ కూడా అదేనని మాకు తెలిసినది. అహ్మదీయులు ఇతరుల కంటే ఎక్కువ పవిత్ర ఖుర్‌ఆన్‌ను అభిమానిస్తారని తెలిసినది.

యుగాండా నుండి ఒక కేథలిక్ మిత్రులు ఇట్లు వ్రాసిరి. నేను యుగాండా జాతీయ టి.వి.లో ఇంగ్లాండ్‌లో ఏదో ఇస్లామీయ సభ జరుగుతున్నదని జల్స ప్రకటన చూశాను. సరే ఇది ఎలాంటి సభ జరుగుతున్నదో చూడాలని నేను భావించాను. కావున శనివారము రోజున నేను టి.వి. పెట్టాను. అందులో తెల్లటి తలపాగ చుట్టుకున్న ఒక వ్యక్తిని ప్రసంగిస్తుండగా చూశాను. ప్రసంగం వినడం మొదలు పెట్టాను. కాని టి.వి.ని వదిలి పెట్టి లేవలేక పోయాను. మొదటి నుండి చవరి వరకు మొత్తం ప్రసంగమును విన్నాను. స్త్రీల గురించి ఇస్లామీయ బోధనలు ఎక్కడా లభించవు. స్త్రీల హక్కుల గురించి ఇలా పిలుపునిస్తుండగా నేనెవరిని చూడలేదు. కావున వారు వెంటనే స్క్రీన్ మీద వున్న నంబరును సంప్రదించారు. స్త్రీల గురించి చేయబడిన ఈ ప్రసంగము లిఖిత పూర్వకంగా నాకు కావాలని కోరినారు. ఇన్‌షాఅల్లాహ్ వారికి ఇది అందించబడును.

మరో అహ్మదియేతర మిత్రులు అబ్దుల్లాహ్ కూయి గారు లైబేరియా నుండి ఇట్లు తెలిపిరి. జల్స ప్రసారాలను చూసే నా ఉద్దేశమేముండెననగా అహ్మదీ ముస్లిములు మరియు ఇతర ముస్లిముల మధ్య వున్నటువంటి భేదము నాకు తెలియవలెను. అహ్మదియ్య జమాఅత్ గురించి అహ్మదియేతర విద్యావంతులు చెప్పే విషయములో వాస్తవము ఎంత వరకున్నది. జమాఅత్‌నకు వ్యతిరేకంగా చేయబడుతున్నది మొత్తం దుష్ప్రచారము జల్స చూసిన తర్వాత నాకు నమ్మకం కలిగినది. వాస్తవానికి అహ్మదియ్యహ్ జమాఅత్ ద్వారా ప్రపంచానికి ఇస్లాం సందేశము అందుతున్నది. అహ్మదియ్య జమాఅత్ మాత్రమే వాస్తవరీతిలో ఇస్లాం నిజమైన సందేశాన్ని అందిస్తున్నదని ఇతర ప్రజలకు తెలుపుట నా కర్తవ్యమని నేను భావిస్తున్నాను.

లైబేరియా నుండి ఒక మిత్రులు కూడ ఇట్లు తెలిపిరి. మత సామరస్యము వలన జల్స కార్యక్రమాలను వీక్షించాలని నేను పాల్గొంటిని. వేదిక పరదాపై వ్రాసి వున్న పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని చదవగానే నేను చాలా ఆశ్చర్యానికి గురయ్యాను. అహ్మదీయులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని నమ్మరని, గౌరవించరని అహ్మదియేతరులు ప్రచారము చేస్తారు. కాని దీనికి విరుద్ధంగా అహ్మదీయులు ప్రపంచమంతటా హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను ప్రచారము చేస్తున్నారు. అహ్మదియ్యహ్ జమాఅత్ ఖలీఫా తన ప్రసంగములో పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు, హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను పదే పదే ప్రస్తావించడం వలన హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో గల ప్రేమకు ప్రత్యక్ష సాక్ష్యముగా నిలిచినది.

ప్రెస్, మీడియా ద్వారా కూడ అల్లాహ్ తఆలా కృపానుసారము కవరేజ్ అయినది. బి.బి.సి తన రీజనల్ టి.వి.లో ప్రసారము చేసెను. బి.బి.సి. సౌత్ కూడ ఒక డాక్యుమెంటరీ ప్రసారము చేసెను. ఈ నివేదికను బి.బి.సి.వరల్డ్ కూడ ప్రసారము చేసెను. ఇంకా బి.బి.సి.నేషనల్ న్యూజ్ చానల్ కూడ ఈ వార్తను పదే పదే ప్రసారము చేసెను. ఖచ్చితంగా ఎంత మందికి సందేశము అందినదో చెప్పాలంటే కష్టమని వీరు అంటున్నారు. కాని ఒక అంచనా ప్రకారము 52 మిలియన్ల మందికి సందేశము అందినది. 40 వెబ్‌సైట్లు జల్స వార్తను ప్రసారం చేశాయి. వీరి స్వంత పాఠకులు

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

సుమారు 27 మిలియన్ల మంది వున్నారు. 20 పత్రికలలో జల్సా గురించి వ్యాసములు మొదలైనవి ప్రచురితమైనవి. దీని పాఠకులు 7 లక్షల మంది వున్నారు. జల్సా గురించి 16 రేడియో కార్యక్రమాలు ప్రసారమైనవి. 16 మిలియన్ల మంది వరకు సందేశము అందినది. ఇదే విధంగా 12 టెలివిజన్ చానళ్ల ద్వారా వార్తలు ప్రరాము చేయబడినవి. వీటి కవరేజ్ ద్వారా 22 లక్షల మంది వరకు సందేశము అందినది. ఈ మాధ్యమములతో పాటు సోషల్ మీడియా ద్వారా కూడ సుమారు 63 లక్షల మంది వరకు సందేశము అందినది.

బంగ్లాదేశ్ అమీర్ గారు ఢాకా నుండి ఇట్లు వ్రాశారు. ఢాకా కేంద్ర మస్జిద్ నారాయణ్ గంజ్ బహ్మన్ బాడియాఁ చిట్టాగాంగ్‌లో ప్రత్యక్ష స్ట్రీమింగ్ ద్వారా సభ్యులు పాల్గొన్నారు. ఇంకా ఇట్లనిరి. నివేదిక ప్రకారము 8 వందల కంటే ఎక్కువ అహ్మదియేతర అతిథులు జల్సాను విన్నారు, సద్వినియోగం చేసుకున్నారు. ఇంకా ఇట్లనిరి. బంగ్లాదేశ్‌లోని 10 ఆన్‌లైన్ పోర్టర్లు, పత్రికలు జల్సా వార్తలను చిత్రములతో పాటు ప్రసారం చేశాయి. వీటిలోని మూడు చాలా ప్రసిద్ధి, ప్రఖ్యాతి చెందినవి. చాలా తక్కువ చెప్పినను ఆన్‌లైన్ పోర్టర్లు, పత్రికల ద్వారా సుమారు 54 లక్షల మంది ఈ వార్తను చదివినారు.

ఎమ్.టి.ఏ. ఇంటర్నేషనల్ ద్వారా కూడ కవరేజ్ అయినది. యూట్యూబ్ ద్వారా 15 మిలియన్ల కంటే ఎక్కువ మంది చూశారు. సుమారు 5 గంటల వరకు య్యూట్యూబ్ ద్వారా చూశారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా 35 వేల మంది ఎమ్.టి.ఏ.ను వీక్షించారు. 1.97 మిలియన్ల మంది దీనిని చూశారు. ట్విట్టర్ ద్వారా ఒక లక్ష మంది కంటే ఎక్కువ ఎమ్.టి.ఏ.చూశారు. 35 వేల మంది కంటే దీనిని ఇష్టపడ్డారు. అనంతరం వారు దీనిని ఇతరులకు పంపారు. ఫేస్ బుక్ ద్వారా కూడ ఐదున్నర లక్షల మంది వరకు సందేశము అందినది. ఇదే విధంగా ఎమ్.టి.ఏ. వెబ్ సైట్ ద్వారా ఒక లక్ష సార్లు చూడబడెను. ఏ.ఆన్.డిమాండ్ ద్వారా కూడ రెండు లక్షల కంటే ఎక్కువ మంది జల్సాను చూశారు.

ఈ చాలా సంక్షిప్త విషయములు చెప్పబడెను. చాలా సమయము పట్టినది. అల్లాహ్ తఆలా ఈ జల్సా ఇతర ఫలితములను కూడ సృష్టించుగాక! సత్యమైన వ్యక్తులకు అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాం వైపు దృష్టి గతము కంటే ఎక్కువ శ్రద్ధ కలుగుగాక! ఈ నామ మాత్రపు విద్యావంతుల దుష్టత్వము నుండి జమాఅత్‌ను, సత్యమైన ఆత్మలను రక్షించుగాక!

--- ఖుత్బా సానియా ----

---

మన విజయము, సఫలము సత్కర్మలలో దాగి వున్నందున కర్మల సవరణ గురించి హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సూచించిరి. పవిత్ర, పరిశుద్ధ వ్యక్తులే ప్రపంచములో విప్లవము సృష్టించగలరు. ఈ లక్ష్యమ, గమ్యమును చేరుటకు నేటి కాలములో అనేక అవరోధాలు, కారణాలు ఏర్పడినవి. వాటిని గుర్తించి, సూచించి వాటి నుండి దూరముండవలెనని హుజూర్ మనకు సూచించిరి. హుజూర్ ఇట్లనిరి. "సమాజములోని దుష్టత్వములు, వాటి వ్యాప్తి నేడు ఆచరణ ప్రమాదముగా మారినది. మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు పలు దుష్టత్వములకు అభిప్రాయ స్వాతంత్ర్యము పేరిట చట్టరీత్యా రక్షణ కల్పించడం జరుగుతుంది. అనగా వీధి దుష్టత్వము వీధిలో, నగర దుష్టత్వము నగరములో, దేశ దుష్టత్వము దేశములో యుండెను. కాని నేడు ప్రయాణ సౌకర్యములు, టి.వి. ఇంటర్నెట్ ఇంకా వివిధ మీడియా ప్రతి వ్యక్తిగత, ప్రాంతీయ దుష్టత్వమును అంతర్జాతీయ దుష్టత్వముగా మార్చెను. ఇంటర్నెట్ ద్వారా వేలాది మైళ్ల దూరములను దాటి సంబంధములు ఏర్పరచుకొని నిర్లజ్జ, నిసిగ్గు విషయములను వ్యాపింపజేయుచున్నారు. అమ్మాయిలకు మాయమాటలు చెప్పి వారి కర్మల స్థితులు అటుంచగా వారిని ధర్మము నుండి దూరము చేయుచున్నారు".

(ఖుత్బా జుమా 6 డిశంబర్ 2014)

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(1వ పేజి తరువాత చదువుము)

దేవుని ఆగ్రహానికి గురి అయ్యేవారికి ఆ దేవదూతలు ఎలా కనిపిస్తుంటారు? వారిపై దేవదూతలు అవతరించినచో ప్రకోపానికి గురి చెయ్యునట్టి దేవదూతలు కనిపిస్తుంటారు. ఆ సమయంలో దేవదూతలను చూడడం ద్వారా వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఎందుకనగా వారిని నాశనం చేయుటకే ఆ దేవదూతలు అవతరిస్తుంటారు. ఆ దేవదూతలు అవతరించిన తరువాత అవిశ్వాసులకు ఎలాంటి వ్యవధిని ఇవ్వడం కుదరదు. ఈ క్రమంలోనే బదర్ యుద్ధంలో శిక్షించు దేవదూతలు కూడ అవతరించారు. కొంత మంది అవిశ్వాసులకు దివ్యరూపంలో ఆ దేవదూతలు కనిపించారు కూడ. కాని అది వారి వినాశనకారి సమయం. కావున ఆ దేవదూతల ద్వారా వారు ఎలాంటి ప్రయోజనాన్ని అయినా పొందగల్గేవారా?.

ఇక్కడ ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేయడం జరిగింది. అదేమనగా మానవుని మనస్సుకు అనుగుణముగానే దేవదూతలు సంభాషిస్తుంటాయి. మానవుని వ్యక్తిత్వం ఏ విధముగా ఉంటుందో ఆ విధమైన దైవవాణులే వారిపై అవతరిస్తుంటాయి. సాధారణముగా కొందరు వ్యక్తులు వారిపై దైవవాణులు అవతరించగానే గొప్ప వ్యక్తులమని భావిస్తుంటారు. వాస్తవానికి ఇదిచాలదు. ఎందుకనగా దైవవాణులు ఎల్లప్పుడు మానవుని స్వభావంనకు అనుగుణముగానే అవతరిస్తుంటాయి. ఖాదియాన్‌కు గుట్టల ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి కూలి పనుల కోసం వస్తుండేవాడు. ఆ వ్యక్తి అధికముగా మా వద్దనే కూలి పని చేసేవాడు. ఈ క్రమంలోనే అప్పుడప్పుడు అతడు ఏదో ఒక పనిమీద హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి వద్దకు వెళ్ళేవాడు. హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి అతనికి నమాజ్ చదువుము అని ప్రత్యేకమైన శ్రద్ధను కల్పించుటకు ప్రయత్నించారు. కాని ఆ వ్యక్తి మాత్రం నమాజ్ సానూఁ పజిది నహీ (అనగా నమాజ్ నా లాంటి వాడికి కాదు ) అని అనేవాడు. దైవికముగా ఒకరోజు ఆ వ్యక్తి మస్జిద్‌లో నమాజ్ సల్పుచుండగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ చూశారు. అతడు నమాజ్‌ను పూర్తి చేసిన తరువాత ఏంటి విశేషం? అని అడిగారు. అందుకు ఆ వ్యక్తి ఈ రోజు నాపై "ఉట్ ఓవే సువ్వర్ నమాజ్ పడ్" అనగా ఓ పంది! లేచి నమాజ్ చదువుము అని దైవవాణి అవతరించింది. అందుకే నేను నమాజ్ చదవడం మొదలుపెట్టాను అని సమాధానం ఇచ్చాడు. దీనిని పరీక్షగా చూసినచో ఇది దెయ్యపు వాణి కాదని అర్థమవుతుంది. ఇది ఖచ్చితముగా దేవుని నుండి అవతరించిన దైవవాణి. కాని అది అతని స్థాయికి అనుగుణముగా అవతరించినది. అంతేగాని కేవలం దైవవాణిని మాత్రమే పరిగణలోకి తీసుకోకూడదు. ఆ దైవవాణిలో అల్లాహ్ తాలా ప్రేమను కురిపించినాడా? లేక ఆ వ్యక్తి వ్యక్తిత్వానికి అనుగుణముగా అవతరింపజేశాడా? అని చూడడం జరుగుతుంది.

ఈ విషయం ద్వారా మనకు ఒక సృష్టి సిద్ధాంతం కూడ తెలుస్తుంది. అదేమనగా దేవదూతలు సత్యముతో అవతరిస్తుంటారు. విశ్వాసులలో ఉన్నత విశ్వాసం గలవారు, తక్కువ విశ్వాసం గలవారు, దైవాంశసంభోదితులు, దైవాంశ సంభోదిత రహితులు వంటి వారు ఉంటారనే విషయం తెలిసిందే. అదే విధముగా ప్రవక్తలలో కూడ స్థాయిలు ఉంటాయి. హజ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం జకరియ్యా, ఇల్యాస్, యూసూఫ్ అలైహిముస్సలాం వలే ఒక ప్రవక్తయే. కాని స్థాయి పరంగా అందరి కంటే గొప్పవారు. కావున ఏ విధముగానైతే స్థాయిల రీత్య అందరు సమానంగా ఉండరో అదే విధముగా వారి దైవవాణులు కూడ ఒకే విధముగా ఉండవు. ప్రతి ప్రవక్తపై అవతరించు దైవవాణి వారి వారి వైభవానికి అనుగుణముగా ఉంటుంది. ఈ సిద్ధాంతాన్ని దృష్టియందుంచుకున్నచో తౌరాత్, ఇంజీల్, జబూర్ వంటివి పవిత్ర ఖుర్ఆన్ వలే ఎందుకు అసాధారణమైనవి కావు? అనే ప్రశ్నకు కూడ సమాధానం లభిస్తుంది. ఏ ప్రవక్తలపై ఆయా గ్రంథాలు అవతరించాయో ఆయా ప్రవక్తల వైభవానికి అనుగుణముగా దేవుడు వాటిలో శుభములను కల్పించినాడు. అల్లాహ్ తాలా విభిన్న స్థాయిలు కల్గిన పనులను విభిన్న ప్రవక్తలకు అప్పగించి మరల అందరికి ఒకే విధమైన సామాగ్రిని అందించడం ఎలా సాధ్యమవుతుంది. మొత్తానికి పనిని బట్టియే అతనికి సామాగ్రిని కల్పించడం జరుగుతుంది. పనిని బట్టియే అతడు ఆయా ప్రవక్తలకు అనుచరులను అనుగ్రహిస్తుంటాడు.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 5, పుట 13, ప్రచురణ ఖాదియాన్ 2010).**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

అమీర్ సాహెబ్ జర్మని ప్రసంగం:–

అనువాదం తరువాత గౌ॥ అమీర్ సాహెబ్ జర్మనీ గారు తమను తాము పరిచయం చేసుకున్న తరువాత ఆ నగరమును గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు: ఈ నగరం ఇస్రోలోహన్ జర్మనీలోనే ఒక ప్రత్యేక నగరం. ఇది రుహ్ర్ గెబిట్‌కు అంచున ఉన్నది. అంతేగా ప్రొటెస్టంట్ చర్చికి పశ్చిమ దిశలో ఉన్నది. ఈ నగరములో ముందు నుండే ముసల్మానుల మూడు మస్జిద్‌లు ఉన్నాయి. నేడు మనం నాలుగవ మస్జిద్‌కు శంకుస్థాపన చేస్తున్నాము.

ఈ నగరంలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ 1992లో ప్రారంభించ బడింది. ఒక ప్రాంగణంను అద్దెకు తీసుకొని జమాఅత్ కార్యక్రమాలను నిర్వహించేవారము, జమాఅత్ సభ్యుల పెరుగడం వలన ఇప్పుడు ఈ ప్రాంగణం చిన్నదైపోయినది.

మస్జిద్ కోసం ఈ ప్రాంతాన్ని 2009లోనే పరిశీలించాము, 2010లో కొనుగోలు చేయడం జరిగింది. ఈ ప్రాంతం 1615 మర్బా మీటర్ల వైశాల్యం గలదు. కావున దీనిని 96715 యూరోలలో కొనుగోలు చేశాము. ఈ మస్జిద్‌లో పురుషులకు మరియు స్త్రీలకు విడి విడిగా ప్రార్థన ప్రాంగణాలతో పాటు 12 మీటర్ల ఎత్తు వరకు ఒక మినార్‌ను అదే విధముగా 6 మీటర్ల వ్యాసంలో గోపురాన్ని నిర్మించడం జరుగుతుంది. అంతేగాకా 13 వాహనాలకు అనుకూలముగా పార్కింగ్‌ను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

జర్మని ముస్లిమేతర ప్రముఖుల ప్రసంగాలు:

అమీర్ సాహెబ్ జర్మనీ ప్రసంగం తరువాత కౌంటీకి చెందిన కమీష్నర్ మిష్టర్ థామస్ గేమ్కే గారు ప్రసంగించారు.

ప్రసంగంలో వారు ఇలా అన్నారు: గౌరనీయులైన ఖలీఫతుల్ మసీహ్! మీతో మాట్లాడు అవకాశం లభించినందుకు నేను చాలా అదృష్టముగా భావిస్తున్నాను. నేను ఈ జిల్లా ప్రజల తరుపు నుండి ఖలీఫతుల్ మసీహ్‌కు స్వాగతం పలుకుచున్నాను.

ఇస్రోలెహన్ నగరం చాలా అందమైన నగరం. ఈ నగరంలో అనేక రకాల కంపెనీలు గలవు, నేడు అన్నింటి కన్న ఎక్కువ సంతోషాన్ని కల్గించు విషయమేమనగా ఈ ప్రాంతంలో నూతనంగా మొదటి సారి మస్జిద్ నిర్మాణంను ప్రారంభిస్తున్నారు. మరల వారు ఇలా తెలిపారు: వివిధ సాంస్కృతి, సాంప్రదాయాల ప్రజలు ఒకచోట ఉన్నప్పుడు తప్పకుండా వారు పరస్పరం ప్రేమానురాగాలతో, గౌరవ మర్యాదలతో జీవనంను కొనసాగించాలి. అందరు సమానులే, తమ అభిప్రాయాలను వ్యక్త పర్చు అధికారం, స్వతంత్రము అందరికి ఉన్నది. ఇక్కడ మస్జిద్ నిర్మాణం పూర్తి గావించబడినచో ఈ ప్రాంతమే మన అందరిని ఏకం చేసి సంభాషించు కొనుటకు అవకాశంను కల్పించును. అంతేగాకా పరస్పరం ఒకరు మరొకరిని తెలుసుకునే, అర్థం చేసుకునే అవకాశం కూడ లభిస్తుంది.

మరల వారు ఇలా తెలిపారు: ఈ ప్రాంతంలో ముసల్మానులు శాంతియుతముగా జీవనాన్ని కొనసాగించాలను కోవడం నిజంగా నాకు ఆనందాన్ని కల్గిస్తుంది. ఒకవేళ మనం అందరం జమాఅత్ నినాదమైన " అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు" కు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచం మొత్తం మీద శాంతి నెలకొనును. చివరిలో వారు నేటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు మరల అందరికి కృతజ్ఞతలు తెలిపారు:

వారి తరువాత రాష్ట్ర అసెంబ్లి సభ్యులు గౌ॥ మైకెల్ స్కెప్లర్ గారు తమ ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు:

గౌ॥ ఖలీఫతుల్ మసీహ్! మీరు నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి నందుకు ముందుగా నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. నేను చాలా సంతోషంతో ఇక్కడి వచ్చాను. నేను ఇక్కడికి ఎందుకు సంతోషంగా వచ్చాను అనగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఈ నగరంలో శాంతి స్థాపన మరియు అభివృద్ధికి కృషి చేయుచున్నది. ఇదియే గాకా అహ్మదియ్య జమాఅత్ కొన్ని రోజుల క్రితమే ఇక్కడ చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టినది.

మరల వారు ఇలా తెలిపారు: మీరు శాంతి సందేశాన్ని వ్యాపింప జేస్తున్నారు. ఈ శాంతియుత సందేశాన్ని ఈ నగరంలో వ్యాపింప జేయువారిని, శాంతి యుతముగా ఇక్కడ నివసించువారికి మేము ఎల్లప్పుడు స్వాగతం పలుకుతూనే ఉంటాము.

మరల వారు ఇలా తెలిపారు: కలసి మెలసి ఉండడానికి మత సామరస్యం, గౌరవం, ఇంటిగ్రేషన్ చాలా ముఖ్యం, ఈ ప్రత్యేకతలన్ని అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌లో మనకు కనిపిస్తున్నాయి.

మరల వారు ఇలా తెలిపారు: ఇక్కడి ప్రజలందరి తరుపున నేను అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు స్వాగతం పలుకుచున్నాను. మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమము కోసం ఎదురుచూస్తుంటాను. మస్జిద్‌ను నిర్మించడం అనగా మీరు ఇక్కడ శాంతియుతముగా జీవిస్తారు అనడానికి ఒక చిహ్నం. ఇలా ఉండడం వలనే ఐక్యమత్యం ఏర్పడుతుంది.

మరల వారు ఇలా తెలిపారు: జమాఅత్ ఇంటిగ్రేషన్‌లో చాలా ముందు ఉంటుంది. " అందరికి శాంతి– ఎవ్వరిని ద్వేషించకు" అనే వారి నినాదమే ఇందుకు ప్రధాన సాక్ష్యం. ఇదియే గాకుండా జమాఅత్ సభ్యులు జర్మనీ భాషలోనే జుమా ప్రసంగాన్ని ఇస్తుంటారు. జర్మనిలో 4.1 మిలియన్ సంఖ్యలో ముసల్మానులు ఉన్నారు. వారి కొరకు 210 మస్జిద్‌లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో 153 వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారు. అందరు సామరస్యముతో కలసి మెలసి ఉంటారు. ప్రజలు పరస్పరం విశాల దృక్పథంతో వ్యవహరించడం చాలా ముఖ్యం, యువకులకు ఏ విధముగా ధార్మికతను నేర్పించాలి, పరస్పరం శాంతి, సామరస్యంలతో ఏ విధముగా కలసి మెలసి ఉండాలో నచ్చజెప్పు విషయంలో మస్జిద్‌లు మరియు చర్చీలు కీలక పాత్రను పోషిస్తున్నాయి.

వీరి తరువాత హెమర్ నగర మేయర్ గౌ॥ మైకెల్ ఎస్కేన్ గారు ఈ విధముగా ప్రసంగించారు: అహ్మదియ్య జమాఅత్ అన్ని కార్యక్రమాలను బహిరంగముగానే చేపట్టుతుందని తెల్పుచూ మేయర్ ఆ విషయంపై ఆనందాన్ని వ్యక్త పరిచారు. నేటి ఈ కార్యక్రమమును కూడ వారు చాటుమాటుగా చేపట్టకుండా అందరితో కలసి మెలసి నిర్వహిస్తున్నారు. ఇక్కడికి నన్ను ఆహ్వానించినందుకు నేను అహ్మదియ్య జమాఅత్‌కు కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

మరల మేయర్ గారు ఈ విధముగా తెలిపారు: ఇక్కడి ఇరుగు పొరుగు వారికి ఇక్కడ మస్జిద్ నిర్మిస్తున్నారనే విషయం తెలియగానే వారు కూడ భయాందోళనలకు గురి అయ్యారు. ఇందు కోసం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఆయా కార్యక్రమాల వలన ప్రజలలో ఉన్నటు వంటి అనుమానాలను, ఆందోళనలను, వారి భయాలను దూరం చేసింది. వారి మదిలో ఉన్నటు వంటి ఇస్లాం యొక్క తప్పుడు రూపం సవరించబడింది. ఫలితముగా విద్వేషాలు ప్రేమానురాగాలుగా మారిపోయాయి. అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌ను నిర్మించి ప్రజలలో ఇస్లాం పట్ల ఉన్న భయాందోళనలను దూరం చేస్తుంది. మరల వారు చివరిలో అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రసంగం:

వివిధ అతిథుల పరిచయ ప్రసంగాల తరువాత ఒంటి గంట 45 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ ప్రసంగాన్ని ఈ విధముగా ప్రారంభించారు:

తషాహుద్, తవూజ్ తస్మియ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు: గౌరవనీయులైన అతిథులందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.

అల్లాహ్ తాలా కృపాను సారం నేడు ఈ ప్రాంతంలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు మస్జిద్ కొరకు శంకుస్థాపన కార్యక్రమమును చేపట్లు భాగ్యము లభిస్తున్నది. అమీర్ గారు తమ పరిచయ ప్రసంగంలో ఈ ప్రాంతంను చాలా సుందరీకరించబడిన ప్రాంతముగా పేర్కొన్నారు. నిశ్చయముగా వారు సత్యాన్నే పలికారు. ఎందుకనగా నేను రహదారుల ద్వారా వస్తున్నప్పుడు, ఒక హొటల్‌లో బస చేసినప్పుడు , దాని 5వ అంతస్తు నుండి ఈ సౌందర్యభరిత దృశ్యాలను చూశాను. నిజానికి ఇది చాలా సౌందర్యవంతమైన ప్రదేశం. ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు కూడ సౌందర్యవంతమైన జీవనాన్ని కొనసాగించినచో ఈ ప్రాంత సౌందర్యం మిక్కిలి రెట్టింపు అవుతుంది. మానవ సౌందర్యము కేవలం రూపురేఖల వలన సౌందర్యం కాదు. వారి గుణగణాల సౌందర్యమే అసలైన సౌందర్యము అనబడుతుంది. ఇక్కడి ప్రజలు ఎంతో గొప్ప ఉత్తమ గుణగణాలు కల్గిన వారనే విషయం ఇక్కడి ప్రజానికానికి తెలుసు. నిశ్చయముగా

AL ISLAM
Al Islam - Official website of Ahmadiyya Muslim Community

AHMADIPEDIA
AhmadiPedia.ORG is an official publication of the Worldwide Ahmadiyya Muslim Jamaat, edited and managed by the Ahmadiyya Archive & Research Centre.
Search

mta INTERNATIONAL
WATCH LIVE
for children's classes, friday sermons, and more

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 09, SEP 2021 Issue No. 36.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

ప్రకృతి ఈ ప్రాంత సౌందర్యాన్ని పెంచినప్పుడు ఇక్కడి ప్రజలు తమ ఉత్తమ గుణగణాల ద్వారా ఆ సౌందర్యాన్ని రెట్టింపు చేశారు. అలా ప్రజలందరు సౌందర్యవంతులుగా మారిపోయారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా మరల ఇలా తెలిపారు:

కొన్ని సార్లు మానవుడే తన ప్రయత్నాల ద్వారా తమ సౌందర్యాన్ని రెట్టింపు చేసుకుంటాడు. కొన్ని కొన్ని భవనాలు కూడ ఆయా ప్రాంతాల సౌందర్యాన్ని పెంచుతుంటాయి. ఇక్కడ ఒక అందమైన మస్జిద్ నిర్మించబడు తుందనే ఆకాంక్షను అమీర్ గారు వ్యక్త పరిచారు. అందమైన మస్జిద్ విషయంలో తెలుసుకోవలసిన వాస్తవమేమనగా, భవన సౌందర్యము కేవలం బాహ్యా సౌందర్యమే అవుతుంది. అంతకు ఎన్నో రెట్లు అధికముగా అల్లాహ్ తాలా మనకు ప్రకృతి పరమైన సౌందర్యాన్ని అందించాడు. అందుకే మానవుడు తన ప్రయత్నంతో ఒక అందమైన భవనాన్ని నిర్మించడం అంత గొప్ప విశేషమైన పని కాదు. ఒక ప్రార్థన భవనపు సౌందర్యము ఆ భవనాన్ని ప్రార్థనలతో నిండునట్లు చేయు ప్రజల చేతిలో ఉన్నది. ఈ మస్జిద్‌ను నిర్మిస్తున్న అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు ఇన్షా అల్లాహ్ తమ ఉత్తమ గుణగణాల సౌందర్యముతో ఈ భవనాన్ని మెరిపింప జేయుదురని నేను ఆకాంక్షిస్తున్నాను. తద్వారా ఇక్కడి ప్రజలలో ఉన్నటు వంటి ఉత్తమ గుణగణాల సౌందర్యము మిక్కిలి రెట్టింపు అవుతుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ప్రార్థనల హక్కులను చెల్లించినప్పుడు ప్రార్థనా మందిరముల సౌందర్యము బహిర్గతమవుతుంది. మస్జిద్ దేవుని గృహము, దేవుని ఆరాధించడం కోసమే మస్జిద్‌లను నిర్మించడం జరుగుతుంది. కావున ప్రజలు ప్రార్థనల హక్కులను చెల్లించినప్పుడు, మనలను సృష్టించిన దైవానికి మనం కృతజ్ఞతలు తెల్పినప్పుడే నిజమైన సౌందర్యము బహిర్గతమవుతుంది. ఆ తరువాత మానవులు, దేవుని ప్రాణులు ఉన్నారు, కావున వారి హక్కులను కూడ చెల్లించువారు కావలెయును. కేవలం ప్రార్థనల హక్కులను చెల్లించినంత మాత్రమున మస్జిద్‌ల లక్ష్యము నెరవేరదు. ఉన్నతమైన మానవ విలువలను ఆచరించు స్థాయికి చేరనంత వరకు మస్జిద్‌ల ఉద్దేశం పూర్తికాదు. మన ధర్మంలో మానవ విలువలకు చాలా ప్రాధాన్యత నివ్వడం జరిగింది. అవి లేనిచో ధర్మమే అసంపూర్ణమగును.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా అన్నారు: ఇక్కడి ఈ సౌందర్యవంతమైన మస్జిద్‌ను చేరుకొను అహ్మదీయులు తమ సృష్టికర్తను ఆరాధిస్తూ అతని ప్రాణుల హక్కులను నెరవేర్చినచో, ప్రాణుల హక్కులను చెల్లిస్తూ ఈ మస్జిద్‌ను ఇంకా సౌందర్యముగా తీర్చిదిద్దినచో నాకు చాలా సంతోషం కల్గుతుంది. ఈ సౌందర్యత ఏర్పడిన రోజునే ఇతరుల హృదయాలలో ఉన్న అపోహలు, అనుమానములు దూరమైపోతాయి. అదే విధముగా కొన్ని చోట్ల కొద్ది మేర వ్యతిరేకత కూడ ఎదురైనట్లుగా మన జాతీయ స్థాయి అమీర్ గారు తెల్పినారు, ఆ వ్యతిరేకత కూడ ఈ మస్జిద్ నిర్మాణంతో దానికి అదే అంతమైపోవును. అలాగే జరుగుననే నమ్మకం నాకు ఉన్నది. ఇన్షా అల్లాహ్.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: మొత్తానికి సహాయ సహకారములు అందించిన వారందరికి నేను కృతజ్ఞతలు తెల్పుచున్నాను. వారిలో మేయర్‌గారు, కౌన్సిలర్ గారు, అదే విధముగా ఈ మస్జిద్ నిర్మాణానికి అనుమతులు ఇప్పించడంలో సహాయపడిన వారు కూడ ఉన్నారు. వారు చూపించిన ఈ ఆధారాభిమానాలు ఇక ముందు కూడ చూపించాలని, అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యుల మరియు ఈ ప్రాంతీయ ప్రజల పరస్పర అనుబంధాలు పటిష్టం కావాలని నేను దుఆ చేస్తున్నాను. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు కూడ ఈ నగర పౌరులే, కావున ఈ నగర పౌరులు నిర్వర్తిస్తున్న విధులను వారు కూడ నిర్వర్తించవలెను. ఇవి ప్రతి నగర పౌరులపై, ప్రతి దేశ పౌరులపై విధించబడుతాయి. నేను ముందుగా తెల్పినట్లుగా ఇన్షా అల్లాహ్ తాలా అహ్మదీయులు తమ ఉన్నత గుణగణాలతో జీవనం కొనసాగించెదరు. ఇన్షా అల్లాహ్ తాలా వీరు తమ గుణగణాలను తప్పకుండా ప్రదర్శిస్తారని నేను ఆశిస్తున్నాను. పరస్పర అనుబంధాలలో, ఒకవేళ ఎవరికైన ఎలాంటి భయాందోళనలు ఉన్న వాటిని ఇన్షా అల్లాహ్ దూరం చేయుటకు తప్పకుండా కృషి చేస్తుందని కూడ ఆశిస్తున్నాను. ఒకవేళ వ్యతిరేకతలు ఏమైన మిగిలి ఉన్నచో అవి కూడ ఇన్షా అల్లాహ్ అంతమైపోవును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: ఇక్కడ ప్రతి ఒక్కరికి తమ అభిప్రాయాన్ని వ్యక్త పర్చు స్వతంత్రము గలదని కమీష్నర్ గారు ఒక మంచి మాట చెప్పారు. ప్రతి నాగరికుడికి ఇందుకు అనుమతి గలదు. నిశ్చయముగా ఆ అనుమతి ఉండాలి. కాని భావవ్యక్తికరణ స్వేచ్ఛతో పాటు ఇతరుల మనోభావాలను దృష్టియందుంచుకోవాలని నేను పదే పదే గుర్తుచేస్తున్నాను. నేను ఈ విషయం పట్ల చాలా శ్రద్ధ చూపుతాను. ఒకవేళ నేను ఇతరుల మనోభావాలను పట్టించుకోకుండా కేవలం నా స్వేచ్ఛను మాత్రమే చూసుకున్నచో వాటి వలన కొన్ని సందర్భాలలో విద్వేషాలు పెరుగుతాయి. కావున ప్రేమాభిమానాలతో జీవించుటకు స్వేచ్ఛతో పాటు ఇతరుల మనోభావాలను గుర్చి ఆలోచించడం కూడ చాలా ముఖ్యం. ఇన్షా అల్లాహ్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులు ఈ విషయంను ఎల్లప్పుడు పాటిస్తూనే ఉంటారు. గతంలో కూడ పాటించారు, ఇప్పుడు కూడ పాటిస్తున్నారు, ఇక ముందు కూడ పాటించెదరు. (తదుపరి సంచికలో)

"మీరు దేవుని వారలైనచో నిశ్చయముగా దేవుడు మీ వాడగును. మీరు నిద్రిస్తున్న సమయమున దేవుడు మీకు రక్షణగా యుండును. శత్రువు పట్ల మీ జ్ఞానం లేకున్నను అతడు కనిపెట్టుకొని యుండును. పైగా శత్రువు ప్రణాళికను విచ్ఛిన్నం చేయును. మీ దేవునిలో ఎన్నెన్ని శక్తులు గలవో మీకింకా తెలియదు. ఒకవేళ మీకు తెలసినచో మీరు ప్రపంచము కొరకు తీవ్రముగా బాధ పడే రోజు ఎన్నడు రాదు. ఒక వ్యక్తి వద్ద ఒక నిధి ఉన్నప్పుడు అందులో నుండి ఒక పైసా ఖర్చు అయినచో అతడు బాధ పడునా? బాధతో రోదిస్తూ తనను తాను నాశనం చేసుకొనునా?, ఒకవేళ మీకు ఆ నిధిని గూర్చి తెలసినచో అనగా దేవుడే మీ అవసరములన్నియు తీర్చుటకు ఎల్లవేళల సిద్ధముగా యున్నాడని తెలసిన తరువాత ప్రపంచం కోసం నీవు ఎందుకు దిగులు చెందుతావు?. దేవుడు ఎంతో విలువైన సంపద.ఆ సంపదను గౌరవించడం నేర్చుకొనుము. నీ ప్రతి అడుగులో అతడు నీకు సహాయమును అందించును. అతని అనుగ్రహం లేనిచో నీ ఉనికియే శూన్యం. నీ ప్రాయసములు, నీ ఆలోచనలు అన్నియు వ్యర్థవేం. ...ఇతర జాతులను అనుసరించకుము. అవి కేవలం బాహ్యా సామాగ్రిపై ఆధారపడి యున్నవి. ఏ విధముగానైతే పాము మట్టిపై ఆధారపడునో, వారు కూడ బాహ్యా సాధనాలపై ఆధారపడి యున్నారు. ఏ విధముగానైతే గ్రద్దలు, కుక్కలు మృత జీవులను భక్షించునో అదే విధముగా వారు కూడ మృత మాంసంను భక్షించుటను ప్రారంభించిరి. వారు దేవుని నుండి చాలా దూరం వెళ్ళిరి. ......" (కిస్తియే నూహ్)

## 126 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 126వ జల్సా సాలాన ఖాదియాన్‌ను దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించుకొనుటకు అనుమతినిచ్చారు. కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు సంకల్పశుద్ధితో ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యమును కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు కూడ ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియా, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz